నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
శనివారం 2 -3-2024 పేజీలు 12

# కుదిరిన టీడీపీ-బీజేపీ పొత్తు!

## ఏపీలో ఐదు ఎంపీ, 5ఎమ్మెల్యే సీట్లు డిమాండ్ చేసిన కమలం

## రెండు ఎంపీ సీట్లకు అంగీకరించిన టీడీపీ అధినేత చంద్రబాబు

## విశాఖ, విజయవాడ స్థానాలను వదిలేందుకు ఇష్టపడని టీడీపీ

**సూర్య బ్యూరో–విశాఖపట్నం**

రాష్ట్రంలో టీడీపీ–బీజేపీ పొత్తు కుదిరినట్టు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనతో సీట్లపై ఇప్పటికే ఒప్పందం చేసుకున్న టీడీపీ, బీజేపీతో కూడా సీట్ల కేటాయింపుపై చర్చలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. బీజేపీ డిమాండ్ చేస్తున్న ఎంపీ స్థానాల్లో.. దాదాపు మూడు స్థానాల్లో టీడీపీకి పట్టు వుంది. విశాఖపట్నంతో పాటు రాజమండ్రి, విజయవాడ స్థానాలను వదిలేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఇష్టపడడం లేనట్టు తెలుస్తోంది. ఆ స్థానాలపై బీజేపీ పట్టు పడతున్నప్పటికీ.. మధ్య మార్గంగా టీడీపీ ఇస్తామన్న స్థానాలకు ఒప్పందం కుదిరే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే... విశాఖ ఎంపీ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఆశలపై నీళ్ళు జల్లినట్టేనని వాదన వినిపిస్తోంది. విశాఖ లోక్‌సభ సీటుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఆశలు అధికంగా పెట్టుకున్నట్టు తెలుస్తోంది. విశాఖ సీటును వదులుకొనేందుకు టీడీపీ ఆసక్తిని చూపించక పోవడంతో... జీవీఎల్ ఆశలు ఆడియాశలుగా మిగిలిపోయే అవకాశమున్నట్టు ప్రచారం జరుగుతోంది.

**సత్తా చాటేందుకు సిద్ధమవుతున్న బీజేపీ!**

వచ్చే ఎన్నికల్లో ఏపీలోనూ తమ సత్తా ప్రదర్శించేందుకు భారతీయ జనతా పార్టీ సిద్ధమైంది. ఒంటరిగా పోటీ చేస్తే గెలవలేమని భావించి టీడీపీతో ఈ సారి పొత్తుకు అంగీకరించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తమకు ఐదు ఎంపీ, ఐదు ఎమ్మెల్యే సీట్లివ్వాలని బీజేపీ అధిష్టానం కోరగా రెండు ఎంపీ, ఐదు ఎమ్మెల్యే సీట్లు కేటాయిస్తామని చంద్రబాబు చెప్పడంతో ఈ చర్చలు ఈ నెల 3వ తేదీకి వాయిదా పడినట్టు తెలుస్తోంది. వాస్తవానికి ఇటీవల జరిగిన పలు పరిణామాల నేపథ్యంలో టీడీపీతో పొత్తులో ఉన్న జనసేనాని పవన్ కల్యాణ్ ఇప్పటికే ఢల్లీ వెళ్లి తన మనసులో మాట చెప్పారు. టీడీపీతో వెళ్తేనే ఈసారి పరువు దక్కుతుందని, తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని బీజేపీ పెద్దల్ని కోరినట్టు తెలిసింది. మధ్యవర్తిత్వంగా కొంతమంది పెద్దలు జోక్యం చేసుకుని మార్చి 1వ తేదీ నాటికి తమ పొత్తుల విషయం తుది రూపు దాల్చేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అయితే అనివార్య కారణాల వల్ల ఈ చర్చలు ఫలప్రదం కాలేదని, అందుకే 3వ తేదీకి వాయిదా వేసినట్టు ప్రచారం జరుగుతోంది.

**ఆ రెండింటిపైనే ఇరు పార్టీల దృష్టి**

ఏపీలో విశాఖ, విజయవాడ, రాజమండ్రి, నర్సాపురం, అరకు మిగతా 2లో

## అపోహల్ని పటాపంచలు చేసిన

# విశాఖ సీపీ

-వృద్ధురాలికి అండగా రవిశంకర్

-ఆక్రమణకు గురవుతున్న ఆమె స్థలానికి రక్షణ కల్పించిన పోలీస్ బాస్

-6న భూకబ్జాలపై ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక అధికారుల నియామకం



**విశాఖపట్నం, మార్చి 1, మేజర్‌న్యూస్:** పోలీసులంటే మన ఫిర్యాదుల్ని పక్కనపెట్టేసి తమ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తారనే అపోహ అందరిలోనూ మిగతా 2లో

## ప్రశాంతంగా ఇంటర్

# పరీక్షలు ప్రారంభం

## నేడు ఇంటర్ సెకండియర్ పరీక్షలు



**విశాఖపట్నం, మార్చి 1, మేజర్‌న్యూస్ :** ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. స్వల్ప ఘటనలు మినహా మిగతా 2లో

## పోలింగ్ కేంద్రాల్లో

# మౌలిక వసతుల కల్పన

**విశాఖపట్నం, మార్చి1, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. వికలాంగుల సౌకర్యార్థం ర్యాంపులు వేశామని, ఇతర వసతులు కల్పించామని, ఓటర్లకు తాగునీరు, పోలింగ్ కేంద్రంలో కాంతి బాగా ఉండేలా విద్యుత్ సంబంధిత సౌకర్యాలు కల్పించామని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామని, అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని స్థాయిల్లో అవసరమైన సిబ్బంది కేటాయింపులు జరిగిపోయాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మిగతా 2లో

## కశింకోటలో కొనసాగుతున్న

# అభివృద్ధి కార్యక్రమాలు

**రూ.3.5 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి అమర్‌నాథ్**



2 లో

## విశాఖలో వైసీపీ మహిళా విభాగం

# ఆత్మీయ సమావేశం

**హాజరైన ఏపీ వైసీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి**



2 లో

## 2023 -24 ఏడాది మొదటి విడత

# జగనన్న విద్యా దీవెన విడుదల

**-జిల్లాలో 45,869 తల్లుల ఖాతాల్లో రూ. 35.17 కోట్లు నిధులు జమ**

**-50,945 మంది విద్యార్థులకు లబ్ధి : జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్**



**శ్రీకాకుళం, మార్చి 1 మేజర్‌న్యూస్:** జగనన్న వి ద్యా దీవెన క్రింద జిల్లాకు రూ. 35.17 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయి. లి2023 - 24 ఏడాది మొదటి విడత జగనన్న విద్యా దీవెన ఆర్థిక సహాయం అక్టోబర్ - డిసెంబర్, 2023 త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.708.68 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన రెడ్డి కృష్ణా జిల్లా, పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా అందించే కార్యక్రమాన్ని మిగతా 2లో

## మారుమూల ప్రాంతాల్లో

# మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**విజయనగరం బ్యురో, మార్చి 1, మేజర్‌న్యూస్:** జిల్లాలో వివిధ టెలికాం సంస్థల ద్వారా మొబైల్ సిగ్నల్స్ అందని మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి టెలికాం సంస్థల ప్రతినిధులను కోరారు. ప్రభుత్వ పరంగా టవర్ల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు సత్వరమే మంజూరుచేసి సహకరిస్తామన్నారు. ముఖ్యంగా ఎస్.కోట, రామభద్రపురం, గంట్యాడ తదితర మండలాల్లోని మారమూల గిరిజన ప్రాంతాలకు మొబైల్ సేవలు అందడం లేదని, యీ ప్రాంతాల్లోని మొబైల్ నెట్‌వర్క్ లేని గ్రామాలకు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని టెలికాం సంస్థలు ముందుకు వచ్చి టవర్లు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలోని ప్రధాన టెలికాం ఆపరేటర్లతో కలెక్టర్ శుక్రవారం తన ఛాంబరులో టెలిఫోన్ టవర్ల



ఏర్పాటు, వాటికి అనుమతుల మంజూరుపై సమీక్షించారు. రామభద్రపురం మండలం ఎనుబరువు, ఎస్.కోట మండలం పల్లపు దుంగాడ, గంట్యాడ మండలం డి.కె.పర్తి తదితర ప్రాంతాల్లో టెలికాం సిగ్నల్స్ అందడం లేదని, రానున్న ఎన్నికల దృష్ట్యా యీ గ్రామాల్లో వెంటనే టవర్లు మిగతా 2లో

# 2023 -24 ఏడాది మొదటి విడత జగనన్న విద్యా దీవెన విడుదల

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ఏ సమస్యనైనా అధికమించాలన్నా విద్య ఉండాలన్నారు. తోటి విద్యార్థులకు తెలియ జేయాలని చెప్పారు. సివిల్ సర్వీసెస్ కు చదువుకునేందుకు అవకాశం ఉందన్నారు. డిగ్రీ తర్వాత సివిల్ సర్వీసెస్ కు ఉన్న పథకాన్ని వినియోగిం చుకోవాలని సూచించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ప్రభుత్వం బిడ్డ పుట్టిన దగ్గర నుండి విదేశీయ విద్య వరకు వివిధ పథకాలు అందజేయడం ప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. అలాగే విద్యకు పేదరికం అడ్డుకాకూడదు అన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో తల్లుల ఖాతాల్లో డబ్బులు జమకానున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 50,945 మంది విద్యార్థులకు గాను 45,869 తల్లుల ఖాతాల్లో రూ. 35.17 కోట్లు నగదు జమ. జిల్లాలో 3,964 ఎస్.సి విద్యార్థులకు గాను 3,602 మంది తల్లుల ఖాతాల్లో రూ. 2,55,42,454/- లు, 1,335 మంది లిఎస్.టిలి విద్యార్థులకు గాను 1,245 మంది తల్లుల ఖాతాల్లో రూ. 71,26,307/- లు, 43,179 మంది లిబి.సిలి విద్యార్థులకు గాను 38799 మంది తల్లుల ఖాతాల్లో రూ. 30,00,54,904/- లు, 1,539 మంది లిఇ.బి.సిలి విద్యార్థులకు గాను 1,433 మంది తల్లుల ఖాతాల్లో రూ. 1,11,56,397/- లు, 158 మంది లిముస్లిం మైనారిటీలి విద్యార్థులకు గాను 138 మంది తల్లుల ఖాతాల్లో రూ.9,51,587/- లు, 747 మంది లికాపులి విద్యార్థులకు గాను 703 మంది తల్లుల ఖాతాల్లో రూ. 67,23,633/-లు, 23 మంది లిక్రిస్టియన్ మైనారిటీలి విద్యార్థులకు గాను 22 మంది తల్లుల ఖాతాల్లో రూ.2,11,943/- లు జమచేశారన్నారు.

విద్యార్థులు స్పందన

ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుకుంటున్నారు అంటే అది కేవలం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ విద్యా పథకాలే ప్రధాన కారణమన్నారు. తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ఎంతగానో ఆదుకుంటుందన్నారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ కల్పనా మాట్లాడుతూ తన తండ్రి రైతు అని తనకి ఒక తమ్ముడు ఉన్నాడని వాడికి కూడా విద్యాదివేనా అందుతుందని, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతు న్నాయన్నారు. పేద తల్లి దండ్రులపై భారం పడకుండా ముఖ్యమంత్రి అన్ని సమాకుర్చుతున్నారని సంతృప్తి వ్యక్తం చేశారుశ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ డిలీశ్వరి మాట్లాడుతూ నా తండ్రి రైతు వ్యవసాయపై ఆధారపడి నాకు చదివించడం నా తండ్రికి చాలా కష్టంగా ఉండే సమయంలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మామయ్య పేదరికం చదువుకి అడ్డంకి కాకూడదని ప్రతి ఒక విద్యార్థికి ఉన్నత విద్యను అందుకోవాలనే లక్ష్యంతో ఎవ్వరు ఊహించిని పలు విద్యా పథకలు ప్రవేశపెట్టి ఉన్నత చదువులు అందిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి నవీన్ ఆర్థిక సమస్యలతో కుటుంబాలకు విద్యాదీవెన ఒక వరమన్నారు. మన ముఖ్యమంత్రి చదువుకు బాటలు వేస్తున్నారని, ఉన్న ఆర్థిక పరిస్థితులు దోహదపడని వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు ఎన్నో విద్యా కానుకలు అందజేస్తున్నారన్నారు. స్వదేశంలో నేకాదు విదేశాల్లో ఉన్నత విద్యను అందింజేస్తున్నారన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ జగనన్న విద్యా దీవెన నమూనా చెక్కును విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, శ్రీశైన కార్పొరేషన్ డైరెక్టర్ డి.పి.దేవ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విశ్వమోహన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి అనురాధ, ట్రైబుల్ వెల్ఫర్ అధికారి శ్రీనివాస్ పలు కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నా

# కశింకోటలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు

అనకాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్: కసింకోటలో గతంలో ఎన్నడు లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. కసింకోట మండలంలో సుమారు మూడున్నర కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి అమర్నాథ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తన హయాంలో కసింకోట మండలంలో సుమారు 15 కోట్ల రూపాయల విలువైన అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, ఈ ప్రాంతం గతంలో ఎన్నడూ లేనంత విధంగా అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు, సిఎస్ఆర్ గ్రాంట్లు కూడా తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని అమర్నాథ్ వివరించారు. ఈనెల 7వ తేదీన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కసింకోట మండలంలో చేయూత పథకానికి సంబంధించిన సభను నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు.

ప్రారంభోత్సవ కార్యక్రమాల వివరాలు

స్థానిక గోవింద కాలనీలో 25 లక్షల రూపాయలతో నిర్మించిన డ్రైన్లు, కల్వర్టులను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.

సచివాలయం-2 పరిధిలో సుమారు ఆరు లక్షల రూపాయలు నిర్మించిన రోడ్డును ఆయన ప్రారంభించారు. రైల్వే ఎస్సీ కాలనీ, భవాని కాలనీలో 25 లక్షల రూపాయలతో నిర్మించిన డ్రైన్లు, కల్వర్టులను మంత్రి ప్రారంభించారు. కస్పావీధిలో సుమారు 20 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా ఒకటో సచివాలయం పరిధిలో స్కూల్ నుంచి గుప్తా ఇంటి వరకు సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చుతో నిర్మించిన రోడ్లను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. సచివాలయం-3 పరిధిలో సుమారు 20 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో నిర్మించిన రోడ్లను మంత్రి ప్రారంభించారు. మేదర వీధి నుంచి కనకమాలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు సుమారు 20 లక్షల రూపాయలు నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. తాళ్లపాలెం గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన గ్రామీణ మంచినీటి సరఫరా పథకాన్ని అలాగే 43.60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.

# విశాఖలో వైసీపీ మహిళా విభాగం ఆత్మీయ సమావేశం

విశాఖపట్నం, మార్చి1, మేజర్న్యూస్ : విశాఖ జిల్లాలోని నూతనంగా ఏర్పాట్కైన జిల్లా మహిళా విభాగ సభ్యులతో నగరంలొవఓని ఆ పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జిల్లా వైసీపీ అధ్యక్షురాలు కృపా జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కల్యాణి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, స్టేట్ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్లు, రాష్ట్ర మహిళా కమిటీ సభ్యులు, జిల్లాలో కొత్తగా ఎన్నుకోబడిన మహిళా కమిటీ సభ్యులు సమావేశమైన పార్టీ భవిష్యత్తు కార్యక్రమాల కోసం చర్చించుకున్నారు. అనంతరం వరుదు కళ్యాణి ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మహిళా పక్షపాతిగా నిలిచిన సీఎం జగన్ను మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు ఇప్పటి నుంచే కష్టించి పని చేయాలని కోరారు. వైసీపీ ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యకలాపాల్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు.

మహిళలే వైసీపీకి సైనికులు

మహిళలే జగనన్నకి సైనికులుగా పని చేయాల్సిన అవసరం ఉందని కల్యాణి కోరారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్ని అందరికీ తెలియజేయాలన్నారు. దేశం లో మరెక్కడా లేని విధంగా ఏపీలో మహిళల రక్షణకు వైసీపీ పెద్ద పీట వేసిం దని, దిశా యాప్, దిశా చట్టం తీసుకు వచ్చారన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఆమె అభినందనలు మహిళా విభాగ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రమణి కుమారి, మహిళా విభాగ జోనల్ ఇన్చార్జ్ పీలా వెంకటలక్ష్మి, జనరల్ సెక్రెటరీ దేవీ విశాలాక్షి, రాష్ట్ర మహిళా సెక్రటరీ రాజే శ్వరి, శిరీష, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ వినీల, జిల్లా జనరల్ సెక్రెటరీ చినతల్లి, రోజా రాణి, జిల్లా మహిళా విభాగ జనరల్ సెక్రటరీ భాను తదితరులు పాల్గొన్నారు.

# అపోహల్ని పటాపంచలు చేసిన విశాఖ సీపీ

మొదటిపేజీ తరువాయి

ఉంటుంది. కానీ విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అలాంటి అపోహల్ని శుక్రవారం పటాపంచలు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 12నుంచి 12.30గంటల వరకు 'డయల్ యువర్ సీపీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదీలు అధికంగా ఉండడంతో మరో అర్ధగంట పెంచారు. ఈ క్రమంలో 94ఏళ్ల వృద్ధురాలు ఏయూ భాస్కరదేవి ఆయన్ను ఆశ్రయించారు. తనది ఎండాడ అని, మధురవాడలో ఉన్న తన స్థలాన్ని కొంతమంది కబ్జా చేస్తున్నారని సీపీకి ఫిర్యాదు చేశారు. వెంటనే సీపీ క్షణాల్లో స్పందించి జాయింట్ సీపీ ఫకీరప్ప, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్ వెంకటరావు, సంఘం రాష్ట్ర కార్యదర్శి టీఎస్ ప్రసాద్తో కలిసి వృద్ధురాలు చెప్పిన చోటకు వెళ్లారు.

స్థలాన్ని పరిశీలించిన సీపీ

వృద్ధురాలు చెప్పిన వివరాలాధారంగా సీపీ సదరు స్థలం వద్దకు చేరుకుని వివరాలు ఆరా తీశారు. సంబంధిత ఏసీపీ, సీఐలను పిలిపించి విచారణ జరిపించాలని, తక్షణమే చర్యలు చేపట్టాలని అక్కడికక్కడే ఆదేశించారు. సమస్య పరిష్కారమయ్యేలా చేశారు. దీంతో భాస్కర దేవి ఉబ్బితబ్బిబయ్యారు. వృద్ధుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన సీపీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే సమయంలో సీపీ అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బందికీ తగు ఆదేశాలు జారీ చేశారు. భూకబ్జాలకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. ఈ నెల 6న ఉదయం 10.30గంటల నుంచి 1గంట వరకు ఓ పోలీస్ అధికారిని అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాట్లో ఉంటారని, భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరిస్తారని ఈ సందర్భంగా సీపీ ప్రకటించారు.

# మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేయాలని కోరారు. మార్చి నెలాఖరులోగా ఎస్.కోట, గంట్యాడ, రామభద్రపురం మండలంలోని గ్రామాల్లో బి.ఎస్.ఎన్.ఎల్., రిలయన్స్ జియో సంస్థల్లో ఏ సంస్థ ద్వారా అవకాశం వుంటే వారితో ఏర్పాటు చేస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇచ్చారు. రామభద్రపురం మండలం రావివలస గ్రామం మైదాన ప్రాంతంలో వున్నప్పటికీ ఇక్కడ కూడా మొబైల్ సిగ్నల్స్ రావడం లేదని, అక్కడ ఏ సంస్థ ద్వారా మొబైల్ సేవలు అందించేందుకు అవకాశం వుందో పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, కలెక్టర్ కార్యాలయ ఎన్నికల విభాగం తహశీల్దార్ ప్రభాకరరావు, బి.ఎస్.ఎన్.ఎల్, జియో టెలికాం సంస్థల ప్రతినిధులు, ఫైబర్నెట్ ప్రతినిధి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదు. శనివారం నుంచీ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు తెలుగు, సంస్కృతం పేపర్లు కావడంతో అంతా ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యారు. జిల్లాలోని 93 పరీక్షా కేంద్రాల్లో 82,776 మంది పరీక్షలకు హాజరుకాన్నారు. ప్రతిరోజు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఈ పరీక్షలు జరుగుతున్నాయి. జిల్లాలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 40,874 మంది (బాలురు 21,693, బాలికలు 19,181),కాగా ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 41,892 (బాలురు 21,800, బాలికలు 20,092 మంది) పరీక్షలు రాయనున్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారిని, ఇంకా జిల్లావ్యాప్తంగా తనిఖీలకు ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్లను అధికారులు నియమించారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష హాల్టికెట్లను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. హాల్టికెట్తోపాటు తమ కాలేజీ ఐడీ కార్డును కూడా పరీక్షలకు తీసుకుని వెళ్లాలి. పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. కాబట్టి విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. అలాగే విద్యార్థులు పరీక్షల్లో సమాధానాలు రాసేందుకు బ్లూ లేదా బ్లాక్ ఇంక్ పెన్నులు మాత్రమే వాడాలి. విద్యార్థులు క్యాలిక్యులేటర్లు, సెల్ఫోన్లు, స్మార్ట్వాచ్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకుని వెళ్లకూడదు. పరీక్షా కేంద్రాల్లో నిర్దేశించిన సీట్లలో మాత్రమే విద్యార్థులు కూర్చుని పరీక్షలు రాయాలి. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ -25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది. అలాగే సమీపంలోని జెరాక్స్ సెంటర్లను కూడా స్థానిక అధికారులు మూయించేశారు.

# పోలింగ్ కేంద్రాల్లోల మౌలిక వసతుల కల్పన

మొదటిపేజీ తరువాయి

మీనాకు జిల్లా కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఈఆర్వోలు పాల్గొన్నారు. విశాఖపట్టణం జిల్లాలో చేపట్టిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో ఫర్నీచర్, లైటింగ్, ర్యాంపులు, టాయిలెట్స్, తాగునీరు వంటి కనీస వసతులను కల్పించామని పేర్కొన్నారు. అవసరమైన అధికారులను, సిబ్బందిని ఆయా కేంద్రాల అవసరాలను పరిగణనలోకి తీసుకొని కేటాయించామని వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# కుదిరిన టీడీపీ-బీజేపీ పొత్తు!

మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గాల ఎంపీ సీట్లను బీజేపీ తనకు కావాలని అభ్యర్థించింది. అయితే అందుకు చంద్రబాబు ప్రతిస్పందిస్తూ అరకు, రాజమండ్రి ప్రాంతాల్ని కేటాయించగలమని చెప్పినట్టు సమాచారం. అలా పొత్తు కుదిరితే రాజమండ్రి నుంచి బీజేపీ తరఫున పురంధేశ్వరి, అరకు నుంచి కమలం గుర్తుపై కొత్తపల్లి గీత బరిలో ఉంటారని చూచాయగా చెబుతున్నారు. చంద్రబాబు ఒప్పుకుంటే నర్సాపురం నుంచి రఘురామ కృష్ణం రాజు, విజయవాడ నుంచి సీఎం రమేష్, విశాఖ నుంచి జీవీఎల్ పేర్లను ప్రతిపాదించే అవకాశం ఉందంటున్నారు. కానీ టీడీపీకి కంచుకోట అయిన ఉత్తరాంధ్ర జిల్లాల్ని ససేమిరా ఇచ్చేది లేదని చంద్రబాబు తెగేసి చెప్పినట్టు తెలిసింది. ఐదు ఎమ్మెల్యే స్థానాలపై మాత్రం నేతలింకా చర్చలు జరుపుతున్నారని తెలిసింది.

# కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

అనకాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్: ఆచార్య యన్. జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో రోజువారి కూలీలుగా పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఆచార్య యన్.జి రంగ రీసెర్చ్ వ్యవసాయ క్షేత్రం నందు కార్మికుల ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ లేబర్ కమిషన్ ఆర్డర్ ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని, రాష్ట్ర కార్మిక శాఖ జారీ చేసిన జాతీయ పండుగ సెలవులు (వేతనంతో కూడిన) కాంట్రాక్ట్ లేబర్ అందరికీ ఇవ్వాలని కోరారు. కార్మికులు మరణిస్తే సహజ మరణానికి 200000/-లు ప్రమాద శాతం మన్నిస్తే 500000/లు రూపాయలు పరిహారం చెల్లించేందుకు జారీ చేసిన జీవోను కాంట్రాక్ట్ లేబర్ కూడా వర్తించేలా చేయాలని అన్నారు. పని ప్రదేశంలో కార్మికులు పాముకాటుకు, ఇతర ప్రమాదాలకు గురైనప్పుడు



రీసెర్చ్ స్టేషన్ అధికారులు బాధ్యత తీసుకొని వైద్యం చేపిచ్చేలా చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీ పరిధిలో ఖాళీ పోస్టుల భర్తీలో కాంట్రాక్ట్ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కొణతాల సంతోష్ కుమార్, ఇసరపు లక్ష్మి , మళ్ళ లక్ష్మి, నక్కా మంగాదేవి, పల్లా రమాదేవి, వేంకట లక్ష్మి, చందక లక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డుకు తూట్లు పొడిచిన ప్రభుత్వాన్ని గద్దె దించండి

## -ఎఐటియుసి జిల్లా కన్వీనర్. వైఎన్ భద్రం



అనకాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్: భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు తూట్లు పొడిచి కార్మికులకు సంక్షేమ ఫలితాలు అందుకుండా చేసిన వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ వైఎన్ భద్రం పిలుపునిచ్చారు. మామిడిపాలెంలో శుక్రవారం

జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తండ్రి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 2009లో రాష్ట్రంలో సంక్షేమ బోర్డు నుండి ప్రారంభించి చనిపోయిన, ప్రమాదాల భారీ పడిన కార్మికులకు బీమా పరిహారం అందించడంతోపాటు ఆడపిల్లలకు వివాహ ఖర్చులు, ప్రసూతి ఖర్చులు సమర్థవంతంగా అందించారని, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని కొనసాగించగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన దగ్గర నుంచి సంక్షేమ బోర్డు నిలిపివేసి చనిపోయిన, ప్రమాదాలకు గురైన వారికి బీమా పరిహారాన్ని నిలిపివేశారని దీంతో భవన నిర్మాణ కార్మికులు కుటుంబాలు రోడ్డునపడ్డాయి అన్నారు. తాను తెచ్చిన కొత్త ఇసుక పాలసీ ద్వారా నిర్మాణ రంగం పూర్తిగా కుదేలై కార్మికులకు పని లేకుండా కష్టాల పాలు చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. కరోనాకాలంలో అనేకమంది కార్మికుల చనిపోగా వారికి బీమా పరిహారం అందలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సైతం తుంగలోకి తొక్కి సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వ అవసరాలకు మళ్లించడం దుర్మార్గమన్నారు. వెంటనే మళ్లించిన నిధులు తిరిగి సంక్షేమబోర్డుకు జమచేసి పెండింగ్ లో ఉన్న క్లైములన్నీ సెటిల్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు గోపాలం మహాలక్ష్మి, మిత్తిపాటికాశి అప్పారావు, అప్పలకొండ, పీలా వెంకట్రావు, కర్ణం సత్తిబాబు, పీలా ఈశ్వరరావు, ఎఐటియుసి నాయకులు చెల్లూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను అందరూ వినియోగించుకోవాలి

## వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం

నర్సీపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంత ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను వినియోగించుకోవాలని నర్సీపట్నం వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం అన్నారు. మండలంలోని చెట్టుపల్లిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష గ్రామీణ ప్రాంత ప్రజల పాలిట వరమని ఆమె అన్నారు. చిన్న అనారోగ్యం వచ్చినా పట్టణానికి వెళ్లి వైద్యం చేయించుకోవడం ఖర్చుతో కూడిన పని అని, అటువంటి మనకు గ్రామస్థాయిలో ఇంటి ముంగిటకే ఆరోగ్య సురక్ష ద్వారా ఉచితంగా వైద్య సేవలు, మందులు అందించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ స్వాతి కరుణ కుమారి రోగులకు వైద్య సేవలు



అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండారావు, వైసీపీ నాయకులు ఇన్నం రమణ, మావూరి రాజారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యంగా విద్యార్థులకు లాప్ టాప్‌లు పంపిణి

పాడేరు:మర్చి 1, మేజర్ న్యూస్ : జాయింట్ కలక్టరు కుమారి భావన వశిస్ట్ మరియువి. అభిషేక్, ప్రోజక్ట్ ఆఫీసర్ఐ టి డి ఏ , వారి చేతుల మీదుగా స్పందన కార్యక్రమము లో అల్లూరి సీతారామరాజు జిల్లా లో గల 4 గురు దివ్యాంగ విద్యార్థులకు లాప్ టాప్ లు పంపిణి చేసియున్నారు. ఇంకనూ 16 లాప్ టాప్ లు అందుబాటులో ఉన్నవి. డిప్లొమా, డిగ్రీ, పి.జి., ఇంజనీరింగు మరియు పొఫెషనల్ కోర్సులు చదువుచున్న దివ్యాంగ విద్యార్థులు (శారీరక,అంధ, బధిర మరియు మానసిక ) లాప్ టాప్ ల కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చు అని శ్రీమతి మాధవి, సహాయ సంచాలకులు/ జిల్లా మేనేజరు, విభిన్నప్రతిభావంతులు, మరియు వయోవృద్దుల సహాయ సంస్థ , అల్లూరి సీతారామ రాజు జిల్లా వారు తెలిపియున్నారు. అభ్యర్దులు ఈ దిగువ తెలిపిన ధృవ పత్రములతో దరఖాస్తు చేసుకొన్న యెడల విద్యార్థులకు అర్హత మేరకు లాప్ టాప్ లు మంజూరు చేయబడునని తెలుపుచూ, మరిన్ని వివరముల కొరకు ఫోన్ నెం. 9441568462ను సంప్రదించవలసినదిగా తెలిచేయడమైనది.



ఎ) లబ్ధిదారుల పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్. బి) లబ్ధిదారుల ఆధార్ కార్డు జెరాక్స్ కాపీలు. సి) లబ్ధిదారుల తెల్ల రేషన్ కార్డు డి) సదరం సర్టిఫికేట్ ఇ) కళాశాల బోనఫైడ్ సర్టిఫికేట్ సహాయసంచాలకులు/ జిల్లా మేనేజర్,విభిన్నప్రతి భావంతులు, మరియువయోవృద్దుల సహాయ సంస్థ, అల్లూరి సీతారామ రాజు జిల్లా

# భువనేశ్వరి ని కలసిన విల్లూరి దంపతులు



విశాఖపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్ : గత రెండురోజులుగా అరకు,అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన అభిమానుల కుటుంబాలను పరామర్శించి శుక్రవారం తిరుగు పయనమైన నారా భువనేశ్వరిని విశాఖ తెలుగుదేశం పార్లమెంటరి పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి,జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇన్చార్జి విల్లూరి తిరుమల దేవి దంపతులు శుక్రవారం ఎయిర్పోర్టు ధగ్గర లో ఉన్న ఎస్ టి బి ఎల్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సత్కరించి విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ జ్ఞాపిక బహుకరించారు.ఈ సందర్భంగా ఆమె విల్లూరి దంపతులతో ముచ్చటిస్తూ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు.పార్టీ స్థాపించిన నాటినుంచి ఎన్టీఆర్ అభిమానులుగా పార్టీ అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలను విల్లూరి దంపతులు ఆమెకు వివరించారు.చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన పార్టీ సానుభూతిపరుల, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన భువనేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు

# ఇళ్ల పట్టాదారులకు పూర్తి స్థాయి భద్రత



దేవరాపల్లి /కె.కోటపాడు,మార్చి 1 మేజర్ న్యూస్ : నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇంటి స్థల హక్కు పత్రాలను పూర్తి స్థాయి భద్రత, సర్వ హక్కులు ప్రభుత్వం కల్పించి, సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారమే పేదల సొంత ఇంటి కల నెరవేర్చి ఇళ్లను లబ్ది దారులకు అందజేస్తుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. కె.కోటపాడులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పాల్గొని పలువురికి ఇంటి స్థల హక్కు పత్రాలను పంపిణి చేశారు. 435 మందికి మంజూరు అయినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, రెవెన్యూ అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తగరంపూడి పీహెచ్సీ అభివృద్ధికి కృషి



అనకాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్: మండలంలోని తగరంపూడి పంచాయతీ పరిధిలో ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, హాస్పిటల్ కమిటీ చైర్మన్ గొర్లి సూరిబాబు హాజరయ్యారు. వివిధ అంశాలపై చర్చించి హాస్పిటల్ కు కావల్సిన సామాగ్రి ఇతర సామాన్లు కొనుగోలుకు వివిధ అంశాలపై తీర్మానించారు. హాస్పిటల్లో మట్టి ఫిల్లింగ్ అలాగే మొక్కలు వెయ్యడం కోసం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్, డాక్టర్లు జి పావని, డి నీలిమ రాణి, వైస్ ఎంపీపీ అయితా ఆనందరాము, ఎంపీటీసీలు పన్నీరు కొండలరావు, జోగా నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

17 సూర్య
పార్వతీపురం

# విద్యారంగ అభివృద్ధికి సీఎం జగన్ ప్రాధాన్యత

## డిప్యూటీ సీఎం, గిరిజన శాఖ మంత్రి రాజన్న దొర

సాలూరు మార్చి 1 మేజర్ న్యూస్.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగా అభివృద్ధికి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపు ఆరోగ్య పరిరక్షణ చర్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వేలకోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారని రాష్ట్ర డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు పీడిక రాజన్న దొర స్పష్టం చేశారు. విద్యార్థుల్లో విద్యా వికాసం తోనే వారి భవిష్యత్తు రాష్ట్ర ప్రగతి ఆధారపడతాయని బలంగా నమ్మిన జగన్మోహన్ రెడ్డి ఆఫీసుగా అడుగులు వేస్తున్నారని అన్నారు. శుక్రవారం ఉదయం సాలూరు నియోజకవర్గ పరిధి కొత్తవలస గిరిజన బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో నిర్మాణం పూర్తి చేసుకున్న అదనపు భవనాలు వంటశాల భోజనశాల భవనాలను ఆయన చేతుల మీదుగా కోట్ల రూపాయలు విలువచేసే భవనాలను విద్యార్థులకు అంకితం చేస్తూ ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్య రంగాన్ని కార్పొరేట్ దీటుగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్య అవకాశాలను మెరుగుపరుస్తూ సీఎం జగన్ ముందుకు పోయి నిరుపేద గిరిజన బడుగు బలహీన వర్గాల ఎస్సీ విద్యార్థులు కూడా పోటీ పరీక్షలలో బెరుకుతనాన్ని పోగొట్టుకొని దీటుగా నిలబడేలా తర్ఫీదు పొందాలన్నా మంచి ఆలోచనతో విద్యావ్యవస్థలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. టేబుల్ పరిచయం ద్వారా డిజిటల్ బోధనకు విద్యార్థులను దగ్గరగా చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పించి ఆరోగ్యకరంగా విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకునే స్థాయిని పొందాలని ఆలోచనతో ఖర్చుకు వెనకాడకుండా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు తగ్గట్టు విద్యార్థులు నైపుణ్యాలను పెంచే విధంగా ముందుకు పోవాలని సూచించారు. అవకాశాన్ని విద్యార్థులు అందిపుచ్చుకొని



వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తద్వారా సమాజాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. విద్యార్థులతో మమేకమవుతూ 10 పరీక్షల విషయంలో అప్రమత్తంగా ఉండి ఏకాగ్రతతో చదువుకొని ఒత్తిడిలకు లోను కాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి పాఠశాలకు వచ్చిన సందర్భంలో విద్యార్థులు ప్రేమ అనురాగాలతో ఆప్యాయ ఆత్మీయ స్వాగతాన్ని పలికి ఆహ్వానించారు.

రోడ్ల అభివృద్ధి గ్రామాలకు శ్రీరామరక్ష..

నియోజకవర్గ పరిధిలోని మూలవలస గ్రామంలో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని మంత్రి రాజన్న దొర శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంతో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసింది అని ఏ మారుమూల గ్రామానికి అయినా రోడ్డు సౌకర్యం ఉంటే తదనంతరం అన్ని సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు నవ నాగరిక సమాజంలో మారుమూల ప్రాంతాల ప్రజలు కూడా అనుసంధానం అయ్యి అభివృద్ధి చెందుతారని అన్నారు రానున్న ఎన్నికల్లో అభివృద్ధిని ఆకాంక్షించి మరో అవకాశాన్ని ఇవ్వాలని పిలుపునిచ్చారు. అయ్యో కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యాదేవన నిధులు ఖాతాల్లో జమ

**జిల్లావ్యాప్తంగా 12.32 కోట్ల రూపాయలు ఖాతాల్లోకి.**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..**



పార్వతీపురం మార్చి 1 మేజర్ న్యూస్.. జగనన్న విద్యాదేవన ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయిన మొత్తాలను సక్రమంగా విద్యాపరమైన అవసరాలకు వినియోగించుకొని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. శుక్రవారం ఉదయం కృష్ణాజిల్లా పామర్రు లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 708.68 కోట్ల రూపాయలను విద్యార్థుల ఖాతాల్లో జగనన్న విద్యా దేవన పథకం కింద మూడవ త్రైమాస్కం నిమిత్తం నేరుగా జమ చేశారు. జిల్లా నుండి కలెక్టర్ నిశాంత్ కుమార్ 18369 నంది విద్యార్థినీ విద్యార్థుల ఖాతాలలో 12.32 కోట్ల రూపాయలను నమూనా చెక్కు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ ఈ బిసి క్రిస్టియన్ వర్గాలకు చెందిన విద్యార్థులు ఖాతాలో 3వ త్రైమాస్కం నిధులు జమ అవుతున్నట్లు తెలిపారు. టిడ్ కో చైర్మన్ జమ్మన్న ప్రసన్నకుమార్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను నిర్దేశిత క్యాలెండర్ ప్రకారం జమ వారి వారి ఖాతాలలో జరుగుతుందని ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెనుకడుగు వేయకుండా ఇచ్చిన మాట ప్రకారం చిత్తశుద్ధితో ముందుకు పోతున్నారని గతంలో ఏ ప్రభుత్వం అందించలేనంత సహాయ సహకారాలు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో సీఎం అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి ఎస్సీ వెల్ఫేర్ జిల్లా శాఖ అధికారి ఎండి గయాజుద్దీన్, జిల్లా బీసీ సంక్షేమ సాధికార అధికారి ఎస్ కృష్ణ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ నాట విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక ఏర్పాట్లు

## స్వీప్ నోడల్ అధికారి రాజశేఖర్ రెడ్డి



పార్వతీపురం మార్చి 1 మేజర్ న్యూస్.. అసెంబ్లీ, పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ రోజున విభిన్న ప్రతిభావంతులకు ఇబ్బందులేకుండా ఓటు వినియోగించుకునేందుకు కేంద్రాలలో ప్రత్యేక ఏర్పాట్లు ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని స్వీప్ నోడల్ అధికారి ఏ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు కలెక్టర్ సమావేశ మందిరంలో ఆ శాఖ జిల్లా అధికారిని కె. కవిత అధ్యక్షతన విభిన్న ప్రతిభావంతులతో ఓటు వినియోగం పై అవగాహన సదస్సును చేపట్టారు శుక్రవారం జరిగిన సమావేశంలో ఓటు యొక్క విలువ ప్రాధాన్యత బాధ్యతలపై ఆయన విపులంగా వివరించారు. ఓటు ఎంతో ప్రాముఖ్యమైనదని దేశ స్థితిగతులను నియంత్రించే నాయకులను ఎన్నుకునే వజ్రాయుధమని అటువంటి ప్రాముఖ్యత కలిగిన ఓటును అందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పోలింగ్ కేంద్రాలలో విభిన్న ప్రతిభావంతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అలాగే ఓటు వినియోగించుకోవడానికి రాలేని పరిస్థితుల్లో ఇంటి వద్ద ఉన్న వారికి ఇంటి నుండే ఓటు వినియోగించుకునే ప్రత్యేక ఏర్పాట్లు కూడా ఎన్నికల కమిషన్ దిశా నిర్దేశం చేసిందని గుర్తు చేశారు. దివ్యాంగులైన వారికి ఈవీఎంల ద్వారా బ్రెయిలీ లిపి ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎలక్షన్ కమిషన్ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కవిత మాట్లాడుతూ ఓటు వినియోగం ద్వారా దేశ పటిష్టత భద్రత నిలబెట్టే అవకాశం మన చేతుల్లోనే ఉంటుందని పోలింగ్ శాతాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ వినూత్న సంస్కరణలను తీసుకువచ్చిందని ఆమె అన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పి



పార్వతిపురం, మార్చి 1, ( మేజర్ న్యూస్): ఇంటర్ పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పి దిలీప్ కిరణ్ ఆకస్మాకంగా సందర్శించారు. స్థానిక భాస్కర్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్షలు జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సిఆర్పిసి సెక్షన్ అమల్లో ఉంటుందని మనం మానేత వ్యక్తులు గాని గుర్తింపు లేని వ్యక్తులు పరీక్ష కేంద్రాల లవర్ లో సంచరిస్తే చర్యలు తప్పమన్నారు అలాగే ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలు తరలింపు తగిన భద్రత నడుమ చేపట్టాలని ఇందుకు సంబంధించి ఎన్నికల చీఫ్ కు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి సమయానికి పరీక్ష కేంద్రాలకు తరలిరావాలని ఆలస్యమైతే ప్రవేశం ఉండదని అన్నారు.

# అర్హులకు ఇళ్ల స్థలాలు పంపిణీ

## ఎమ్మెల్యే జోగారావు



పార్వతిపురం మార్చ్ 1 (మేజర్ న్యూస్): పట్టణంలో నివేద వార్డుల్లో గతంలో జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు పొంది అని వారి కారణాల వల్ల రద్దు కావడంతో వారిని గుర్తించి మరల రంగంపేట గ్రామ శివారులో ఇళ్ల స్థలాలు పంపిణీ స్థానిక ఎమ్మెల్యే జోగారావు చేతుల మీదుగా జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని 24 23 వార్డులకు చెందిన పలువురు లబ్ధిదారులకు శుక్రవారం ఈ పట్టాలు పంపిణీ చేశారు. ఇప్పటికైనా లబ్ధిదారులు జాఫియం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని ప్రభుత్వం అందిస్తున్న రైతును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తదితరులకు ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో ఆయ అవార్డు కౌన్సిలర్లు లబ్ధిదారులు ఉన్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి... డి ఎం ఓ



పార్వతిపురం రూరల్, మార్చ్ 1 (మేజర్ న్యూస్): ఈనెల మూడో తేదీన జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఎందుకు సంబంధించి ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని జిల్లా మలేరియా అధికారి టి జగన్మోహన్ రావు అన్నారు. శుక్రవారం అయినా పట్టణంలోని జగన్నాథపురం లో గల పీహెచ్సీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పల్స్ పోల్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయితే సతశాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయగలమని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. పోలియో లేని నవ సమాజాన్ని రూపొందించేందుకు వైద్య శాఖతో పాటు అన్ని శాఖలు సమన్వైన గా ముందుకు వెళ్లాలని అన్నారు.

## మేముసిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే శంబంగి




బొబ్బిలి:మార్చి 01(మేజర్ న్యూస్):ప్రతి కుటుంబాన్ని బూత్ కమిటీ సంప్రదించి వైసిపి ప్రభుత్వంలో ఆ కుటుంబానికి అందిన లబ్ధిని వివరించాలని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సూచించారు.శుక్రవారం ఉదయం బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల బూత్ కన్వీనర్ల సమావేశం అయినా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎక్కడ లోటుపాట్లు ఉండరాదనే లక్ష్యంతో బూత్ కమిటీలను పక్కాగా నియమించామని ప్రతి ఇంటి తోను పార్టీ క్యాడర్ మమేకం అవ్వవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి బూత్ స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు సచివాలయ కన్వీనర్లు గృహసారథులు కలిసి మేము సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ శ్రేణులు అంతా ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించి మరో నెల 15రోజుల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,వైస్ చైర్మన్లు చలికాని మురళీకృష్ణ,గొలగాన రమాదేవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు వైసీపీ సీనియర్ నాయకులు తూముల భాస్కరరావు, జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్,పట్టణ జెసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సైకో జగన్ ని ఇంటికి పంపించేందుకు టీడీపీ జనసేన శ్రేణులు సిద్ధంగా ఉండాలి మాజీ ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట మార్చి 1 మేజర్న్యూస్:సైకోజగన్ ను ఇంటికే పరిమితం చేయడానికి ఎస్.కోట నియోజకవర్గం టీడీపీ నాయకులు , కార్యకర్తలు సిద్దంగా ఉండాలని ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పిలుపునిచ్చారు శుక్రవారం లలిత కుమారి గారు ఆధ్వర్యంలో లక్కవరపుకోట మండల కేంద్రము, లో గల ఆమె స్వగృహం వద్ద నియోజకవర్గములోని పార్టీ ముఖ్య నాయకులతో నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అ ఎన్నికలు త్వర్వలో సమీపిస్తున్నాయి అని ఆ ఎన్నికల్లో భాగంగానే తెలుగుదేశం పార్టీ ఆదేశాలమేరకు ఈ రోజు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశానికి శృంగవరపుకోట నియోజకవర్గములోని ఐదు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.వీరికి ఆమె రాష్ట్ర రాజకీయాల పై అలాగే నియోజక వర్గ రాజకీయాలలో చోటు చేసుకుంటున్న పరిణామాలు పుకార్లపై వివరించారు ఈ రోజు జరిగే ఈ సమావేశం ఎన్నికల శంఖారావానికి తొలి మెట్టుగా ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. నిన్న తాడేపల్లి గూడెంలో తెలుగుదేశం – జనసేన పార్టీల ఉమ్మడి భారీ బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల యుద్ధానికి సై అంటూ.. సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేసారని కనుక యోజకవర్గములోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలు కూడా సిద్ధంగా ఉండాలని సూచించారు గత 2019 ఎన్నికలు కంటే 2024లో భారీ మెజార్టీతో అటు విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ భరత్ ని , ఇటు అసెంబ్లీ అబ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి వైసీపీ పార్టీని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దించే లక్ష్యంతో చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్టంలో స్వర్ణయుగాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. చంద్రబాబు – పవన్ కళ్యాణ్ ఉమ్మడి పార్టీల గెలుపుతో రాష్ట్రంలో ఉన్న అన్నీ వర్గాల వారు సంతోషంగా ఉండాలన్నా ప్రజల తల రాత మారాలన్న, యువతకు,



మహిళకు ఉపాధి అవకాశాలు రావాలన్న, రాష్ట్రం పారిశ్రామికంగానూ, ఆర్థికంగానూ పురోగతి చెందాలన్న చందరబాబు సీఎం అవ్వాలని కనుక వైసీపీని జగన్ మోహన్ రెడ్డిని ఓడించడమే లక్ష్యంగా టీడీపీ–జనసేన పార్టీలో ఉన్న రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకూ గల నాయకులు, కార్యకర్తలు యుద్ధానికి సంసిద్ధంగా ఉండి, ప్రతీ ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని కోరారు. అదేవిధంగా ఇతర పార్టీల నుండి గానీ మరియు వైసీపీ పార్టీ నుండి గానీ తెలుగుదేశం పార్టీలోకి వచ్చ్చేరిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించాలని, మనమందరం కూడా ఎటువంటి అపోహలకు గురికాకుండా ఉండాలని నియోజకవర్గములోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు తెలియజేసారు . మీకు ఎటువంటి కష్టమొచ్చినా, ఆపద వచ్చిన మేము ఉన్నామనే మాట మర్చిపోవద్దని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల అందరికీ కోళ్ళ కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, శృంగవరపుకోట నియోజకవర్గములోని ఐదు మండలాల నుండి రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకూ గల వివిధ హొదాల్లో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, సర్పంచ్ లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లు, యువత, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో 112 మంది ఎంపిక



పాలకొండ, మేజర్ న్యూస్ పాలకొండలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన జాబ్ మేళాలో 112 మంది ఎంపి కయ్యారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లో భాగంగా పాలకొండ నియోజకవర్గం సంబంధించి స్థానిక శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళను శు క్రవారం నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలో 13 కంపెనీల ప్రతినిధులు హాజర య్యారు. జాబ్ మేళాకు 386 మంది హాజరుకాగా అందులో 112 మంది వివిధ కంపనీలో ఎంపిక కావడం జరిగింది. శాసన మండలి సభ్యులు మరియు ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ జాబ్ మేళాను యువత సద్విని యోగం చేసుకొని మంచి ఉద్యోగం పొందాలని కోరారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా కోఆర్డినే టర్ కె వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ నియోజ కవర్గ స్థాయిలో ఉద్యోగ మేళా నిర్వహించటం సంతోషదాయకం అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు జీతంతో సంబంధం లేకుండా మంచి ఉద్యోగ అనుభవం పొంది ఆ పై అవకాశం అందిపుచ్చు కోవాలని అన్నారు.జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి యు. సాయికుమార్ మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు రాబోయే రోజుల్లో నైపుణ్యాభివృద్ధి సంస్థ మరిన్ని నిర్వహించుటకు చర్యలు తీసుకుంటుం దని అన్నారు.జాబ్ మేళలో గ్రామీణ అభవృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి యు సాయికుమార్, శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస రావు, శ్రీ సత్య సాయి మేనేజింగ్ డైరెక్టర్ బీ. లక్ష్మి నారాయణ, డీ.వీ. రమణ పాల్గొన్నారు.

సూర్య
విజయనగరం

## డంపింగ్ యార్డు లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



బొబ్బిలి: మార్చి 01 (మేజర్ న్యూస్):పట్టణ సమీపంలోని కృష్ణా పురం రోడ్డు లోఉన్న డంపింగ్ యార్డు ను మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఇందులో భాగంగా పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో రాజా నగర్ కాలనీ అమ్మి గారి కోనేరు గట్టు, ఓంకార్ థియేటర్ మరియు కృష్ణాపురం రోడ్డులో ఉన్న పాత డంపింగ్ యార్డ్ ఏరియాలను పరిశీలించారు. అనంతరం అమ్మి గారు కోనేరు గట్టు మరియు ఓంకార్ థియేటర్ ఏరియాలలో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ మరియు కాలువలలో సిల్ట్ తొలగించుటను పరిశీలించారు. కృష్ణాపురం రోడ్డులో ఉన్న పాత డంపింగ్ యార్డ్ ను పరిశీలించి అక్కడ జరుగుతున్న చెత్తను స్క్రీనింగ్ చేయు పనుల గురించి పర్యావరణ ఇంజనీరు వారిని అడిగి తెలుసుకున్నారు. కంచర వీధిలో జరుగుతున్న వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ పరిశీలించి వివరాలు వార్డు వాలంటీరు నుండి అడిగి తెలుసుకున్నారు.

## సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి: మార్చి01(మేజర్ న్యూస్):బొబ్బిలి మండలంలో పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు మంజూరైన సీఎం సహాయనిది చెక్కులను బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శుక్రవారం అందజేశారు. బొబ్బిలి మండలం పారాది గ్రామానికి చెందిన మావిరెడ్డి సూర్యచంద్రరావుకు రెండు లక్షల 50 వేల రూపాయలు, కొండదేవుపల్లి గ్రామానికి చెందిన బోరపురెడ్డి ప్రమీల కు రెండు లక్షల రూపాయలు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షులు ఉత్తరావల్లి అప్పలనాయుడు,వైసీపీ నాయకులు హాజరయ్యారు.బి

# ఫిష్ ఆంధ్ర వాంజా ప్రారంభోత్సవం



భీమునిపట్నం, మార్చి 01,మేజర్ న్యూస్ : జీవీఎంసీ పరిధి 4వ వార్డు చేపల తిమ్మాపురంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పి. ఎమ్. ఎమ్. ఎస్. వై.) పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టముగా చేపడుతున్న ఫిష్ ఆంధ్ర – ఫిట్ ఆంధ్ర అనే నినాదంతో మత్స్యకారులకు , నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఫిష్ ఆంధ్ర వాజ్ యూనిట్ ను భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అవంతి మాట్లాడుతూ దేశీయ తలసరి చేపలు వినియోగం పెంచడం కోసం, నిరుద్యోగుల ఉపాధి వల్లే లక్ష్యం గా ఈ వాజ్ యూనిట్ ను ఇక్కడ ప్రారంభించారని అన్నారు. మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు షేక్ వాల్ మహమ్మద్ మాట్లాడుతూ మరడపూడి అభిమన్యు ఫిష్ ఆంధ్ర వాజ్ యూనిట్ ను మంజూరు చేసినట్లు చెప్పారు. లబ్ధిదారుడు వాటా 40%, ప్రభుత్వ వాటా 60% గా నిర్ణయించి మొత్తం పథకం కింద 50 లక్షలు మంజూరు చేయడమైనదని తెలిపారు. యూనిట్ ను జిల్లా కమిటీ లో ఎంపిక చేసి మంజూరు చేయడమైనది. ఈ కార్యక్రమం లో జీవీఎంసీ 4వ వార్డు కార్పొరేటర్ దొలపల్లి ఏడుకొండలు (కొండబాబు) , ఎ. ఓ. విజయకృష్ణ, ప్రాజెక్ట్ మేనేజర్ పి. కృష్ణ, ఎఫ్. డి. ఓ. మురళి, లావణ్య, మత్స్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దర్జీల సమస్యలు పరిష్కరించాలి

**-న్యూ నవ్యాంధ్ర రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంది మహేష్**



అనకాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్: కశింకోటలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు దర్జీల సమస్యల మీద న్యూ నవ్యాంధ్ర రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంది మహేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎంతో వైభవంగా వున్న మా దర్జీ వృత్తి రఢీమేడు అందుబాటులోకి వచ్చిన తరువాత మా వృత్తి కి పూర్తిగా ఆదరణ కరువైనది. సరిపడినంత ఆదాయం లేక వేరే పనులకు వెళ్లి కుటుంబాన్ని నడిపిస్తున్నారని, గత ప్రభుత్వాలు ఏవి టైలర్స్ కోసం ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదు. ప్రస్తుత ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహనరెడ్డి ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో అన్ని ప్రాంతాలలో మా సమస్యలు విని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే సంవత్సరానికి పదివేలు ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారం లోకి వచ్చిన వెంటనే జగనన్న చేదోడు పథకం ద్వారా పది వేలు అందించారు. పనులు లేక ఇబ్బందులు పడుతున్న ప్రస్తుత పరిస్థితులలో స్కూల్ విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ స్థానికంగా వున్న టైలర్స్ ద్వారా కుట్టించుకోవాలని ఆదేశించినందున టైలర్స్ కు ఆర్థికంగా ఎంతో ఉపయోగ పడింది. అలాగే దర్జీ ఫెడరేషన్ కు చైర్ పర్సన్ నియమించి టైలరింగ్ వృత్తి కి గుర్తింపు ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ప్రభుత్వానికి ఋణపడి ఉంటామని, టైలర్స్ కు ఏభై సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ ఇప్పించాలని, 150 యూనిట్లు వరకు విద్యుత్ రాయితీ ఇప్పించాలని, ఆరోగ్య బీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, వృత్తి పరికరాలు కొనుగోలు చేయుటకు వడ్డీ లేని రుణాలు ఇప్పించాలని, సామజిక భవనాలకు స్థలం కేటాయించాలని కోరి ప్రార్థిస్తున్నాను అన్నారు. మా యందు దయవుంచి మా సమస్యలు పరిష్కరించాలని హృదయ పూర్వకంగా కోరుతున్నాను

# అనకాపల్లి జిల్లాకు కేంద్ర పోలీసు దళాలు

**ఎన్నికల అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ**



అనకాపల్లి, మార్చి 1, మేజర్వన్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనకాపల్లి జిల్లాకు కేంద్ర పోలీసు దళ సిఐఎస్ఎఫ్ కంపెనీ చేరుకున్నది. వీరికి అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ జూనియర్ కాలేజీలో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటారు. దీనిలో భాగంగా గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ లు, రూట్ మార్చ్ లు, వాహన తనిఖీలు, తదితర విధులు ఎన్నికలు పూర్తయినంతవరకు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కేంద్ర పోలీసు దళాలతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లోని వివిధ పరిస్థితుల గురించి, ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఒక టీం లాగా లోకల్ పోలీస్ లతో సమన్వయం చేసుకొని పనిచేయడం గురించి, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలు గురించి అవగాహన కల్పించారు. వారికి వసతి సౌకర్యాలు చూపించి, లైసెన్ ఆఫీసర్లను నియమించి ఎటువంటి అవసరం ఏర్పడిన వెంటనే తెలియజేయాలని ఈ సందర్భంగా వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి.సుబ్బరాజు, ఎ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అమిత్ కుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకర్రావు, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25న గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష

**జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ**



అనకాపల్లి, మార్చి1, మేజర్ న్యూస్ఏప్రిల్ 25వ తేదీన జరిగే ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ తెలిపారు. శు క్రవారం డి.ఈ.ఓ. కార్యాలయంలో జరిగన కార్యక్రమంలో ఆమె గురుకుల విద్యాలయాల సంస్థ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకులాలలో విలువలతోకూడిన విద్య, ఉచిత వసతి, సంరక్షణ, పోటీపరీక్షలకు ప్రత్యేక శిక్షణ వుంటుందని కనుక ఉన్నత పాఠశాల విద్యకు ఏపిఆర్ ఎస్ కేట్ (ఏపీ ఆర్ జె క్యాట్), ఇంటర్మీడియేట్, డిగ్రీ లకు ఏపిఆర్ జెసి మరియు డిసి సెట్ (ఏపీ ఆర్ జె%డ%. డి సీ సెట్ ) ప్రవేశ పరీక్షలు జరుగుతాయన్నారు. మార్చి1వ తేదీనుండి 31వ తేదీ వరకు ఆన్లైన్ %ట్టిజు://ఖజూతీం.ఖజూఎటం.అఅ% ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్షలు అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాలలో జరుగుతాయని వెల్లడించారు. ఎ.పి.ఆర్.జె.సి.(బాలురు) నర్సీపట్నం ప్రిన్సిపాల్ వి.వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నర్సీపట్నంలో బాలుర, విజయనగరం జిల్లా తాటిపూడిలో బాలికల విద్యాలయాలు వున్నాయని చెప్పారు. బాలుర గురుకుల విద్యాలయం నర్సీపట్నంలో 5వ తరగతిలో ప్రవేశానికి 80 సీట్లు, 6,7,8 తరగతులకు ఖాళీలను బట్టిసీట్లు వుంటాయని చెప్పారు. ఏపిఆర్ఎస్ కేట్ పరీక్షలు ఉదయం, ఏపిఆర్జెసి మరియు డిసి సెట్ పరీక్షలు మధ్యాహ్నం జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాటిపూడి ప్రిన్సిపాల్ డి.ప్రమీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# 39,773 మందికి రూ.26.54 కోట్ల విద్యా దీవెన

**-కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**



అనకాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్ జిల్లాలో 39,773 మంది విద్యార్థులకు రూ.26 కోట్ల, 54 లక్షల 2 వేల727ల విద్యాదీవెన వారి తల్లుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన విద్యాదీవెన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్.సి. ఎస్.టి. మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేస్తున్నదని తెలపారు. ఈ సంవత్సరం విద్యాదీవెన క్రింద వారి తల్లుల ఖాతాల్లో సొమ్ము జమచేస్తున్నట్లు 35,923 మంది బి.సి. విద్యార్థులకు రూ.24కోట్ల 13 లక్షల 57వేల 291లుకుగాను 31.589 మంది వె.త.ల వారికి రూ 21 కోట్ల 21లక్షల 65వేల 270లు, 1.372 మంది ఈబిసివారికి రూ.1కోటి 08 లక్షల 55 వేల 695లు, కాపు విద్యార్థులకు 2.962 మంది కి 1కోటి 83 లక్షల 36 వేల 326లు జమ చేయడం జరిగిందన్నారు. షెడ్యూల్డు కులాల 3,078 మందికి రూ.1కోటి 96 లక్షల 12 వేల 645లు, షెడ్యూల్డు తెగల విద్యార్థులు537 మందికి రూ.27 లక్షల 39 వేల 154లు, 235 మంది మైనార్టీ విద్యార్థులకు రూ.16 లక్షల 93వేల 768లు జమ చేసినట్లు తెలిపారు. అంతకు ముందు కృష్ణా జిల్లా పామర్రు నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని అందరూ చూశారు. అనంతరం విద్యాదీవెన చెక్కును కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ డి.డి. కె.రాజేశ్వరి, ఎస్.సి. సంక్షేమ శాఖ డి.డి. అజయ్ బాబు, ఎ.టి.డబ్ల్యు.ఓ. నాగశిరీష , విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లులు తదతరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**

అనకాపల్లి, మార్చి1, మేజర్ న్యూస్ ఈనెల 7వ తేదీన అనకాపల్లి లో జరిగే ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తో కలిసి ఏర్పాటుచేసిన వెబ్ ఎక్స్ సమావేశం లో మాట్లాడుతూ జిల్లా అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా అవగాహన కలిగించాలన్నారు. రేపటినుండి పిసినికాడ గ్రామం వద్ద ఎంపిక చేసిన స్థలంలో పూర్తిస్థాయి పనులు చేపట్టాలన్నారు. హెలిపాడ్ నిర్మాణం, సభాస్థలి ఏర్పాట్లు వేగంగా చేయాలన్నారు. సభకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు సరఫరాకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుధ్యం పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రజలు వచ్చేందుకు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. సభ ప్రాంగణంలో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయాలన్నారు. అగ్ని మాపక దళం సిద్ధంగా ఉండాలన్నారు. ఈ వెబ్ ఎక్స్ లో అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్ని కృష్ణ జయరాం జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు

# టిడ్కో గృహాల నిర్మాణంలో దోపిడీ చేసిన మాజీ మంత్రి అయ్యన్న

**ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్**

నర్సీపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు నర్సీపట్నంలో టిడ్కో గృహాల నిర్మాణాన్ని అడ్డుపెట్టుకొని రూ.10 కోట్లు దోపిడీకి పాల్పడ్డారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ తీవ్ర ఆరోపణలు చేశారు . శుక్రవారం ఆయన అధికారులు, నాయకులతో కలిసి టిడ్కో గృహాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, 2018 సంవత్సరంలో టిడ్కో గృహాల నిర్మాణానికి కాంట్రాక్టర్‌చేసుకున్న అగ్రిమెంట్లో 15 నెలలో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని ఉందని తెలిపారు. ఆ సమయంలో మంత్రిగా ఉన్న అయ్యన్న టిడ్కో గృహాల మీద దృష్టి పెట్టకుండా తన సొంత ఇంటి నిర్మాణం మీద దృష్టి పెట్టారని విమర్శించారు. కాంట్రాక్టర్ తో కుమ్మక్కై అయ్యన్న రూ. 10 కోట్లతో సొంత ఇల్లు నిర్మించుకున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన కొత్త వీధి రోడ్డు నిర్మాణం, మినీ ట్యాంక్ బండ్ నిర్మాణాన్ని చూసి తట్టుకోలేకపోతున్న అయ్యన్న గతంలో ఇదే రోడ్డు విస్తరణకు శిలాఫలకం వేసి మూడు కోట్ల రూపాయలు జేబులో వేసుకున్నారని, పెద్ద చెరువు మీద ట్యాంకుబండ్ ఏర్పాటు చేస్తానని శిలాఫలకం ఏర్పాటు చేసి ఆరు కోట్ల రూపాయలు దోచేసారని ఆరోపించారు. మినీ స్టేడియం, కళ్యాణ మండపాల శిలాఫలకాలు వేసి ఆ మొత్తాన్ని అయ్యన్న జేబులో వేసుకున్నారని, లబ్ధిదారులకు గ్రాఫిక్స్ చూపించారని విమర్శించారు. మంత్రిగా పనిచేసిన అయ్యన్న అభివృద్ధి



చేసింది ఏమీ లేదని, ఆయన సొంత గ్రామమైన అల్లిపూడికి కనీసం రోడ్డు వేయించుకోలేక పోయారని ఎద్దేవా చేశారు. టిడ్కో గృహాల ఆలస్యం వెనుక అయ్యన్న ఉన్నారన్న వాస్తవాన్ని లబ్ధిదారులు గ్రహించాలని పేర్కొన్నారు. మరో రెండు నెలల్లో సామాన్లు సర్దుకుని అయ్యన్న అల్లిపూడికి వెళ్లడం ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో త్వరలోనే పూర్తి కాబోతున్న గృహాలను శనివారం నుంచి లబ్ధిదారులకు సచివాలయాల ద్వారా అందజేస్తామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, సిరసపల్లి నాని, చినబాబు, మున్సిపల్అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# కె.వి.ఆర్ ఎస్టేట్ మేనేజింగ్ పార్ట్నర్ కాయల సూరారెడ్డి జన్మదిన వేడుకలు

విశాఖపట్నం మార్చి 1 మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకట రెడ్డి సోదరులు కె.వి.ఆర్ ఎస్టేట్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరా రెడ్డి జన్మదినం సందర్భంగా విశాఖపట్నం సీతమ్మధర కె.వి.ఆర్ ఎస్టేట్ ఆఫీసు వద్ద జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతరం కాయల వెంకట రెడ్డి మాట్లాడుతూ నా సోదరుడు అంటే నాకు ప్రాణం అని మీకు అందరికీ తెలిసిందే... నా



తమ్ముడు నిండు నూరేళ్ళు ఆయు ఆరోగ్యాలతో ఆనందంగా ఉండాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని వెంకట రెడ్డి పేర్కొన్నారు,ఈ పుట్టిన రోజు వేడుకలలో పలువురు ప్రముఖ వ్యాపార వేత్తలు, అభిమానులు, కె.వి.ఆర్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# మండల కేంద్రంలో పల్స్ పోలియో ర్యాలీ



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- ఈనెల 3 నుంచి 5 వరకు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మూడు రోడ్ల జంక్షన్ వరకు శుక్రవారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పి రాంబాబు మాట్లాడుతూ సున్న నుంచి ఐదేళ్ల లోపు గల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని చెప్పారు. దీని వల్ల భవిష్యత్తులో చిన్నారులకు అంగవైకల్యం వంటి సమస్యలు రావని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఓ సారి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రం చుట్టూ పోలీసుల పహారా మధ్య కట్టుదిట్టంగా జరిగింది. ఈ పరీక్ష కేంద్రాన్ని స్థానిక సీఐ రుద్ర శేఖర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రం ఆవరణలో 144 సెక్షన్ అమల్లో ఉందని బయట వ్యక్తులు లోపలికి ప్రవేశించకూడదని హెచ్చరించారు. పరీక్ష కేంద్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టిగా పోలీసు బందో బస్తును ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పలు కార్యక్రమాల్లో అవంతిశ్రీనివాస్

ఆనందపురం మండల పరిధిలో శనివారం భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అందులో భాగంగా ఆనందపురం పంచాయతీ పరిధిలో జగనన్న రిజిస్ట్రేషన్ ఇల్ల పట్టాల పంపిణీ, చందక పంచాయతీ పరిధిలో వాటర్ స్కీం ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వాటికి సంబంధించి పట్టాలు పంపిణీ చేసి అనంతరం శొంఠ్యం పంచాయతీలో నాలుగు గంటలకు పట్టాల పంపిణీ చేస్తారని ఆనందపురం, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం తెలిపారు

# సిటీ పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా మిలాన్ 2024 అవార్డు



భీమునిపట్నం, మార్చి 01, మేజర్ న్యూస్ : గత వారం లో విశాఖ ఆర్. కె.బీచ్ లో 5 రోజుల పాటు జరిగిన మిలాన్ 2024 విజయ వంతం కావడంలో తన వంతు పాత్ర పోషించినందుకు సిటీ పోలీస్ కమిషనర్ భీమిలి సిఐ రమేష్ ను అభినందించారు. అంతేకాకుండా మిలాన్-2024 అవార్డు ను సి.ఐ రమేష్ కు అందజేశారు. మిలాన్ 2024 కార్యక్రమంలో సుమారు 5,000 మంది పోలీసులు బందోబస్తు కు వచ్చారు. అయితే సి.ఐ ఎక్కడ తొనకకుండా వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి అవసరాలు తీర్చారనీ , ముఖ్యంగా పోలీసులు వారికి ఫుడ్ సప్లై నుంచి విశ్రాంతి సమయం వరకు సి.ఐ చూసుకున్నారు. ఇందుకు గాను సిటీ పోలీస్ కమీషనర్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా భీమిలి పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ , పోలీసులు, ఎఎస్.ఐ తదితరులు ఎంతో ఆనందం వ్యక్తంచేశారు.అనంతరం వారు మాట్లాడుతూసమాజంలో లా అండ్ ఆర్డర్ ని కంట్రోల్ చేయాలంటే సిఐ రమేష్ లా చేయాలనీ అన్నారు. భీమిలి కొన్ని ప్రాంతాల్లోరాత్రి పది దాటితే పోకిరీల ఆకతాయి అల్లర్లు, గొడవలు కొట్లాటలు , రౌడీ షీటర్ల అడ్డు అదుపు లేని నేరాలు ఘోరాలు గతంలో ఎన్నో జరిగాయని ఈ విధంగా జరుగుతుంటే సామాన్యుడి గుండెల్లో ఒకటే భయం ఎవరు వచ్చి ఏమి చేస్తారో తెలియని పరిస్థితి భీమిలి కి సరైన రక్షక భటుడు ఎప్పుడు వస్తాడా అని ఎదురుచూపులు చూస్తుండేవారనీ, అయితే దేముడు సి.ఐ ని పంపారా అన్నట్లువచ్చిన వారానికే భీమిలి స్టేషన్ లోపల సహచరులకు విధి విధానాలు లు తెలిపి స్వరూపమే మార్చాడనీ తానేంటో భీమిలి కి పరిచయం చేసారనీ అన్నారు.పగలు రాత్రి లా అండ్ ఆర్డర్ కంట్రోల్ కి తెచ్చారనీ ,ఇక మీదట ఎవరైనా తప్పు చేస్తే భీమిలి స్టేషన్ లో నేనంటూ ఒక్కడ్ని ఉన్నానని ప్రజలకు భరోసా ఇచ్చారనీ చెప్పారు.అంతేకాకుండా తను భాధ్యత నే లక్ష్యం గా చేసుకుని సామాన్యులకి భరోసాగా నిలిచి భీమిలి లో ప్రశాంతి ని పంచారనీ అన్నారు. ఇకమీదట పోలీస్ అంటే సి.ఐ లా ఉండాలనే బాధ్యత ను ఇచ్చారనీ అన్నారు. ఈ సందర్భంగా భీమిలి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ లు,పోలీసులు, ఎఎస్.ఐ లు తదితరులు సి.ఐ రమేష్ కు అభినందనలు తెలిపా

# ఆస్తి పన్ను పై వడ్డీ మాఫీ

**గాజువాక జోనల్ కమిషనర్**

గాజువాక, మార్చి 1 మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ. ఎం. యస్. నెం. 35 ఎం.ఎ ఉత్తర్వుల మేరకు రాష్ట్రం లో ఉన్న అన్ని నగరపాలక పురపాలక సంఘాలలో ఆస్తి మరియు ఖాళీ జాగా పన్నుల విషయం లో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు మరియు ఈ ఆర్థిక సంవత్సరం పన్ను పై విధించిన వడ్డీ ని వన్ టైమ్ మెజర్ గా మాఫీ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే పన్ను చెల్లించవలసిన పన్ను చెల్లింపుదారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరం తో సహ ఒకే సారి తేది. 31-03-2024 లోపు చెల్లించినట్లైతేనే ఈ వడ్డీ మినహాయింపు వర్తిస్తుందనీ తెలియ జేశారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులు, ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడ్డీ మినహాయింపు లబ్ధిని పొంది మీ యొక్క ఆస్తి మరియు ఖాళీ జాగా పన్ను బకాయిలని వడ్డీ లేకుండా ఒకే సారి చెల్లించవలసినది గా కోరారు. ఈ మొత్తాన్నిమున్సిపల్ ఆఫీసు ఇంటి పన్నుల వసూల కౌంటర్ లేదా మీ వార్డు సచివాలయంల లో చెల్లించవచ్చుననీ , అంతే కాకుండా పన్నులను ఆన్-లైన్ ద్వారా https://cdma.ap.gov.in నెట్-బ్యాంకింగ్ ద్వారా కానీ, డెబిట్ / క్రెడిట్ కార్డు ల ద్వారా కానీ, యూ.పీ.ఐ ల ద్వారా కూడా చెల్లించవచ్చు నని శుక్ర వారం జోనల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# లుంగపర్తిలో పల్స్ పోలియో ర్యాలీ



దుంబ్రిగుడ, మార్చి 1, మేజర్‌న్యూస్:- ఈనెల 3 నుంచి 5 వరకు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అనంతగిరి మండలంలోని లుంగ పర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఆ గ్రామం పురవీధుల గుండా వైద్య సిబ్బంది ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మంజు భార్గవి మాట్లాడుతూ సున్న నుంచి ఐదేళ్ల లోపు గల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని చెప్పారు. దీని వల్ల భవిష్యత్తులో చిన్నారులకు అంగవైకల్యం వంటి సమస్యలు రావని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాకేష్, హెచ్ వి పసుపులేటి వెంకటలక్ష్మి, సూపర్వైజర్ సంజీవరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ గాయత్రి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు ,వైద్య సిబ్బంది , అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

17 సూర్య శ్రీకాకుళం

## ముఖ్యమంత్రిగా బాబు వస్తేనే ఏపీకి మళ్ళీ మంచి రోజులు

శ్రీకాకుళం మార్చి 1 (మేజర్ న్యూస్) : చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి అయితే గాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడదని రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయకత్వం కావాలని ప్రజలు కోరుతున్నారని శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్ అన్నారు శ్రీకాకుళం పట్టణంలోని కంపోస్ట్ కాలనీ మంగవారి తోట తెలుగుదేశంపార్టీకార్యకర్తలు అందవరపు శ్రీను కోరాడ కుటుంబాలుకు శంకర్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం రావాలంటే, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయాలని అందరం ఐకమత్యంతో నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ గట్టిపట్టు సాధించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమము రెండు దృష్టిలో రాబోయే రోజుల్లో అందరం తెలుగుదేశం విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రం బాగుపడుతుందని అందువల్ల అందరూ పార్టీ విజయానికి కృషి చేయాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శంకర్ ఆధ్వర్యంలో 50 మంది పార్టీలో చేరారు. వారందరికీ తెలుగుదేశం పార్టీ తరఫున ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, ఉత్తరాంధ్ర కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్



అసోసియేషన్ ప్రెసిడెంట్ బుర్రి మధు, మాజీ %ూవీజ% డైరెక్టర్ బొల్ల నాగేంద్ర యాదవ్, %ుచీూఖీ% నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, అరసవిల్లి కొయ్యాన రాంమోహన్ రావు, టీడీపి సీనియర్ మహిళ నాయకురాలు పేట పద్మ, తులుగు మాజీ సర్పంచ్ కొయ్యాన జగదీష్, భైరి మాజీ సర్పంచ్ ఎండు చిన్నారావు, నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి గొండు శ్యామ్ సుందర్, లుకాలపు పొన్నాడ ప్రసాద్ , పొన్నాడ కిషోర్, గాదెల లక్ష్మి, ఈశ్వర రావు, తంగి నర్సింగ్, సాదు అజేయి, పట్నాన మహేశ్, మైలపిల్లి మూర్తి తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థుల సృజనాత్మక శక్తి బహిర్గతమౌతుంది



నరసన్నపేట మార్చి 1( మేజర్ న్యూస్): నరసన్నపేట పట్టణంలోని గొట్టిపల్లి మినర్వా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులచే నిర్వహించబడిన సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనను ప్రారంభించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు డబ్బీర్ కిరణ్ చంద్ పట్నాయక్ మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత శక్తి బహిర్గతమవుతుందని, ప్రాజెక్టుల ప్రయోగాల విశ్లేషణ ఇతరులకు తెలియజేయడం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెంది విద్యార్థి అన్ని విధాల అభివృద్ధి చెందడానికిఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలను, డిబేటింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులనుపాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ చంద్ సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

నరసన్నపేట/పోలాకి మార్చి 1( మేజర్ న్యూస్ ): పోలాకి మండలంలోని ఈదులవలస ఆంధ్రప్రదేశ్ మోడల్ పాఠశాలలో 2024 – 25 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నట్లు మోడల్ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. ఆన్లైన్లో ప్రవేశ పరీక్ష రుసుము ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 75 రూపాయలు, ఓసి, బీసీ విద్యార్థులకు 150 రూపాయలు నిర్ణీత రుసుము చెల్లించి మార్చి 3వ తేదీ నుంచి మార్చి 31వ తేదీలోగాhttps://apms.ap.gov.in/apms(online% ) ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 21వ తేదీన ఆంధ్రప్రదేశ్ మోడల్ పాఠశాల ఈదలవలస నందు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆరవ తరగతిలో ప్రవేశం కల్పిస్తామని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. మరింత సమాచారం కొరకు ఈ క్రింది ఇవ్వబడినటువంటి ఫోన్ నంబర్స్ కి సంప్రదించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. 8008282009,9652730073.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర, జిల్లా అధికారులు బృందం



నరసన్నపేట మార్చి 1( మేజర్ న్యూస్ ): నరసన్నపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎంత నిర్వహిస్తున్న భవిత నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు శుక్రవారం సందర్శించారు. ఈ బృందంలో ఎన్ అమ్మ నాయుడు అసిస్టెంట్ ఐ.ఈ కోఆర్డినేటర్ మరియు మానిటరింగ్ టీమ్ మెంబర్, బుడుమూరు గోవిందరావు ఐ ఈ కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష శ్రీకాకుళం, వి ఉమా అసిస్టెంట్ ఐ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష శ్రీకాకుళం సభ్యులుగా గల ఈ బృందం భవిత నైపుణ్య శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న శిక్షణ నైపుణ్యత వారి ఆరోగ్యపర విషయాలను పరిశీలించిన కేంద్ర నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ పరిశీలనలో మండల విద్యాశాఖ అధికారులు,గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవిత కేంద్రం ఉపాధ్యాయులు కృష్ణవేణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించాలి

### జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్



శ్రీకాకుళం / జి. సిగడాం, మార్చి 01( మేజర్ న్యూస్): ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను డాక్టర్ రెడ్డీస్ వారి ఆర్థిక సహకారంతో ఆధునికరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిఈఓ షమిక్ త్రిహాన్ కలిసి పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించాలనే ఉద్దేశ్యంతో మారుమూలలో ఉన్న పిహెచ్ సిలను సుందరీకరణ చేసి, అన్ని ఆధునిక సౌకర్యాలతో, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు అభివృద్ధి చేసారని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలానే లేబర్ రూమ్ మరియు లేబరేటరీలను అత్యాధునిక సదుపాయలు కల్పించారని, ఉచితంగా రక్త పరీక్షలు మరియు ప్రసవాలు చేస్తారని వీటిని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారుడాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిఈఓ షమిక్ త్రిహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఇదే స్థాయిలో ఆధునికరించామని మరొక 9 పిహెచ్ సి లు పనులు నవీనికరణకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ హెడ్ – హెల్త్ మరియు న్యూట్రిషన్ సత్తి శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సింగ్ స్టాఫ్ కి ప్రసవాలు జరుపటానికి, అత్యవసర చికిత్సలు అందించటానికి కావలసిన నైపుణ్య శిక్షణను అందిచామని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రెడ్డీస్ సీనియర్ డైరెక్టర్ కెవిఎస్ఎన్ రాజు, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రణవ్ కుమార్ చౌదరి, డాక్టర్ రెడ్డీస్ ప్రతినిధిలు జోగారావు, దీపక్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ మీనాక్షి, రెవిన్యూ డివిజనల్ అధికారి సి. హెచరంగయ్య, తహసీల్దార్ నిర్మల, యంపిపి సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు వెంకట రమణ, సర్పంచ్ ఈశ్వరమ్మ, యంపిటిసి కీర్తి, తవుడమ్మ మెడికల్ ఆఫీసర్ యస్వంత్, సుమబిందు, సిహెచ్ఓ శివప్రసాద్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిబ్బంది సురేష్, అనీల్ కుమార్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్



శ్రీకాకుళం, మార్చి 01( మేజర్ న్యూస్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారుశుక్రవారం కలెక్టర్ వారి ఛాంబర్ లో ఎన్నికలపై పోలీస్, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్ మరియు ఇన్కమ్ ట్యాక్స్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా అటవీ శాఖా అధికారిణి నిషాకుమారి తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న నిఘా వివరాలపై ఆరా తీశారు. అనంతరం జిల్లాలో ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ జిల్లాలో సున్నితమైన ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేలా అధికారులు అన్ని విధాల సిద్ధంగా ఉండాలన్నారు. శ్రీకాకుళం జిల్లా సరిహద్దు ప్రాంతాలు ఒరిస్సా అనుకొని ఉండడంతో అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ లనిర్వహణ పై ఆరాతీశారు, జిల్లాలో ఎక్కడా డబ్బు, మద్యం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో అక్రమ రవాణా జరగకుండా నిఘా ఉంచాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని చెక్ పోస్ట్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, వివిఎస్టీ, తదితర అన్ని రకాల టీమ్లు యాక్టివేట్ కావాలన్నారు. చెక్ పోస్టులలో సీజ్ చేసిన వివరాలను ప్రతిరోజు రిపోర్టు రూపంలో అందించాలన్నారు. పోలీస్, ఇన్కమ్ ట్యాక్స్, ఎక్సైజ్ శాఖ, సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎక్కడా డబ్బు, మద్యం, డ్రగ్స్, ఇతర యాంటీ సోషల్ ఐటమ్స్ అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగానే అక్రమ రవాణా జరిగే అవకాశాలున్న నేపథ్యంలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ అక్రమ రవాణాని అరికట్టాలన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. తద్వారా పనులు సులభతరం అవుతాయని, అలాగే జిల్లా సరిహద్దుల్లో నిఘా చాలా అవసరమన్నారుఈ సమావేశంలో డిఆర్ఓ ఎం గణపతి రావు, అడిషనల్ ఎస్పీ ప్రేమ్ కాజుల్, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్, ఇన్కమ్ ట్యాక్స్ ఆఫీసర్ నాగరాజు, డిటిఓ చంద్రశేఖర్ రెడ్డి, సి సెక్షన్ సూపరెంట్ కుర్మా రావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను పరిశీలించిన ఎంఈఓ.



నరసన్నపేట మార్చి 1( మేజర్ న్యూస్): నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నాడు నేడు పనులను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు శుక్రవారం పరిశీలించారు. పనులను త్వరిత గతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించిన మం డల విద్యాశాఖ అధికారి. ఈ పరిశీలనలో ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు , మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.

# ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు సిద్ధం




పార్వతీపురం, మార్చి 1: రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు, ఓటరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకొనుటకు కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు.
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రణాళికలు, ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీల నోడల్ అధికారులను నియమించడం తో పాటు జిల్లా కంట్రోల్ రూమ్ లు, సోషల్ మీడియా సెల్ లు మరియు ఫిర్యాధులు, నివేదికల నిర్వహణ వ్యవస్థల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. పోలింగు సిబ్బందికి శిక్షణా, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ సమీక్షా సమావేశంలో ఓటరు గుర్తింపు కార్డుల ముద్రణ – పంపిణీ, ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారం, ఫిర్యాదులు మరియు ప్రతికూల వార్తలు, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పన తదితర అంశాలపై తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి ఫారం 7, 8 లపై అభ్యంతరాలను సేకరిస్తున్నామన్నారు. వీడియో, ఫోటో గ్రాఫర్ ల నియమాలకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఎన్ఫోర్స్ మెంట్ ఏజన్సి లను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇంచార్జి జాయింటు కలెక్టరు సి. విష్ణుచరణ్, సీతంపేట ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి కల్పనాకుమారి, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి వి. వి. రమణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మురుగు నీటి శుద్ధి ప్లాంట్ పనులను మొదలు పెట్టాలి

### కమీషనర్ తమీమ్ అన్సారియా



శ్రీకాకుళం, మార్చి 1( మేజర్ న్యూస్) :నగరంలోని వాంబే కాలనీలో వద్ద మురుగు నీటి శుద్ధి ప్లాంట్ పనులను తిరిగి మొదలు పెట్టేందుకు త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని కమీషనర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. సంబంధిత సూపరింటెండెంట్ ఇంజనీర్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం పి.గణపతి, మునిసిపల్ ఇంజనీర్ పొగిరి సుగుణాకర్ ఇతర సిబ్బందితో కలసి ఆమె నగరంలో పర్యటించారు. నగరంలోని మిర్తిబట్టితో పాటు ఆదివారంపేట నుంచి కలెక్టరేట్ వరకు నదికి ఓ వైపున ఉన్న ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీటి కాలువలను వాంబేకాలనీ వద్ద నిర్మించే మురుగు నీటి నిల్వ బావి(స్లంపు) వద్దకు చేర్చి, అక్కడి నుంచి పైపులైను ద్వారా పొన్నాడ కొండ వద్ద నిర్మించే శుద్ధి కేంద్రానికి తరలించి, అక్కడ మురుగునీటిని శుద్ధి చేసి అనంతరం నదిలో విడిచిపెట్టెందుకు ప్రోజెక్టు మంజూరు అయ్యిందని ఆమెకు అధికారులు తెలిపారు. దీంతో పాటు మురుగునీరు శుద్ధి చేయడం ద్వారా వచ్చిన వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేయాలనే ఉద్దేశంతో మొదటి దశ పనులు మొదలుపెట్టామని, అవి పూర్తయితే రెండో దశలో నదికి రెండో వైపున ఉన్న గుజరాతీపేట, పి.ఎన్. కాలనీ పరిసర ప్రాంతాల మురుగు నీటిని గుజరాతీపేట వద్ద మరో శుద్ధి కేంద్రం నిర్మించి అక్కడికి తరలించాలని ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. పలు మ్యాపులను పరిశీలించిన అమె వీటిని త్వరిత గతిని పూర్తి చేసుందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ఆదివారం పేట వద్ద, డే అండ్ నైట్ జంక్షన్, తురాయి చెట్టు వీధి, కనక దుర్గ గుడి వద్ద గల ఫ్లడ్ గేట్లు, డ్రైనేజి అవుట్ లెట్లను పరిశీలించారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



నరసన్నపేట మార్చి 1 (మేజర్ న్యూస్ ): నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో స్థానిక కొత్త వీధి వీధిలో గ్రామపంచాయతీ నిధులు లక్ష 55 వేల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రహదారి పనులను ప్రారంభించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నేతింటి రాజేశ్వరరావు ,వార్డ్ మెంబెర్ బంకుపల్లి లోకనాధశర్మ , మరియు వైశ్యరాజు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## మార్లాపల్లి గ్రామంలో పశు గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం



లక్కవరపుకోట ఫిబ్రవరి )మండలం లోని మార్లాపల్లి గ్రామంలో పశు గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరంను ఎల్ కోట ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్ కె గాయత్రి ఆధర్యంలో శుక్రవారం నిర్వహించారు . ఈ శిబిరంలో పశు వులకు చూలు తనిఖీలు,కృత్రిమ గర్భ దారణ ఇంజెక్షన్లు, ఎదకి రాని పశు వులను, తిరగ పొర్లుతున్న పశువులకు, గర్భకోశ వ్యాధుల కు వైద్యం అందించజేశారు అలాగే ఈ శిబిరంలో రైతులకు ఆడపెయ్యల ఉత్తత్తి పథకం, పశుగ్రాస పెంపకం ప్రాముఖ్యత, ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకం మరియు వేసవి కాలంలో పశు పోషణ మరియు యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కోసం ఆమె వివరించారు ఈ కార్యక్రమం ల్లోవెటర్నరీ సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు

## ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ



శ్రీకాకుళం, మార్చి 1 (మేజర్ న్యూస్) : ఆస్తి పన్నుబకాయిలపై వడ్డీని మాఫీ చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియా అన్నారు. వార్డు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులతో శుక్రవారం ఆమె తన కార్యాలయంలో సమావేశమయ్యారు. వడ్డీ మాఫీ 2024 మార్చి 31 వరకూ ఉంటుందన్నారు. గతంలో వడ్డీ చెల్లించి ఉంటే పన్నులో సర్దుబాటు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఎక్కువ మంది వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు.

## ఓట్ ఫర్ ఓపిఎస్, మన ఓటు మన భవిష్యత్తు

### - పుస్తకాన్ని ఆవిష్కరించిన నూతన వధూవరులు



నరసన్నపేట ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్ ):పెళ్లి పందిరిలో నూతన దంపతులచే ఓపిఎస్ కోసం పోస్టర్ ఆవిష్కరణ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని ఓట్ ఫర్ ఓపిఎస్ మన ఓటు మన భవిష్యత్తు అనే పుస్తకాన్ని నరసన్నపేట మండలం దేవాదిలో జరిగిన జగదీష్ హారిక ల పెళ్లి వేడుకలులో యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. నూతన దంపతులకు పెన్షన్ ఉంటే జీవితానికి భరోసా ఉంటుందని అందుకే సీపీయస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్, జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎల్ బాబురావు, బమ్మిడి శ్రీరామ మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, జిల్లా గౌరవ అధ్యక్షులు కే వైకుంఠరావు, జిల్లా సహాధ్యక్షులు కే దాలయ్య, జిల్లా కోశాధికారి బి రవికుమార్ జిల్లా కార్యదర్శులు జి నారాయణరావు ,కె గణపతి, ఉమాభాస్కర్, రాజేష్,మన్మధరావు, తో బాటు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తాం సహకరించండి!

### . మాజీ మంత్రి గౌతు శివాజీ



పలాస మార్చి 1 (మేజర్ న్యూస్ ):నియోజకవర్గంలో జరుగుతున్న దుర్మార్గమైన పరిణామాలపై స్థానిక ప్రముఖ డాక్టరు దువ్వాడ జీవితేశ్వరరావును మాజీ మంత్రి గౌతు శివాజీ రెండు గంటలపాటు చర్చించారు. నియోజకవర్గంలో రాజకీయాలు వ్యక్తిగతంగా తీసుకొని కక్ష సాధింపు చర్యలుపై విస్తృతంగా శివాజీ చర్చించారు. రాబోయే ఎన్నికల్లో సహకరించాలని శివాజీ డాక్టరును కోరారు. డాక్టర్ సానుకూలంగా స్పందిస్తూ రానున్న రోజుల్లో దుర్మార్గ పాలనపై కలిసికట్టుగా పోరాటం చేద్దామని తెలియజేశారు.

# సీతం లో ప్రస్తుత సమాజంలో ఉన్న రాజ్యాంగం పై అవగాహన సదస్సు



విజయనగరం టౌన్, మార్చి 1, మేజర్ న్యూస్:స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో ప్రస్తుత సమాజంలో వున్న రాజ్యాంగం పై అవగాహన సదస్సును నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక సంస్థాపకులు డా.బ్రహ్మ రెడ్డి వెన్నపూస గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా రాజ్యాంగం అనేది సర్వోత్కృష్ట చట్టం అని పేర్కొన్నారు.భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి రాజ్యాంగం ద్వారానే వచ్చిందని,1950 జనవరి 26 న రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక , ప్రజాస్వామ్య దేశం గా ఎదిగింది అని తెలియచేశారు.మన దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి రాజ్యాంగ అమలు ఎంత వరకు దోహద పడుతుందని వివరించారు.ఈ కార్యక్రమం లో సీతం విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ డాక్టర్ మజ్జి శశి భూషణ రావు గారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి గారు, ఇ .సి. ఇ విభాగాధిపతి డాక్టర్ టి. డి.వి.ఎ.నాయుడు గారు , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ విద్యా కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎ.వి రాజశేఖర్ పాల్గొన్నారు.

## డి.వి సూర్యనారాయణరాజుకు శుభాకాంక్షలు తెలిపిన గూటూరు శ్రీనివాసరావు



పాయకరావుపేట మార్చ్ 1 మేజర్ న్యూస్:ఎం.ఎస్.ఎం.ఈ డెవలప్మెంట్ చైర్మన్ గా విజయవాడలో ప్రమాణ స్వీకారం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ డి.వి సూర్యనారాయణరాజును పాయకరావుపేట పట్టణానికి చెందిన గూటూరు శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సూర్యనారాయణరాజుకు, గూటూరు పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ మేరకు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాపా మాజీ మండల అధ్యక్షుడు దనిశెట్టి బాబురావు, దేవవరపు సూర్య చక్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గళం సమావేశ స్థల పరిశీలన

**ప్రజా గళం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**



పాడేరు :మర్చి 1,మేజర్ న్యూస్ :ప్రజాగలం కార్యక్రమంలో భాగంగా ఈనెల 8వ తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాడేరు విచ్చేయుచున్న సందర్భంగా స్థల పరిశీలన చేయడం జరిగిందని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఇక్కడ పడుతున్న ప్రజా సమస్యలపై నేరుగా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి కార్యక్రమం ఈ ప్రజా గళం కార్యక్రమమని అన్నారు కావున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ ప్రజా గళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బుర్ర విజయ రాణి చిట్టిబాబు విశ్వనాథం శివకుమార్ వెంకటరమణ బుక్క జగదీష్ జ్యోతి కిరణ్ కొండలరావు కోటి బాబు భీమ్ బాబు రుద్ర కృష్ణ రాజేష్ ఈశ్వర్ ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పివిటిజిలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించండి

**ఐటీడీఏ పీవో వి. అభిషేక్**



పాడేరు,మార్చి 1,మేజర్ న్యూస్ :ప్రధానమంత్రి జన్మన్ ప్రోగ్రాం లో భాగంగా అర్హులైన పి వి టి జి గిరిజనులకు ఉచిత విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ ఆదేశించారు. శుక్రవారం పాడేరు మండలం ఇరడా పల్లి పంచాయతీ దిగుసోలములు, వర్తనపల్లి గ్రామాల్లో విద్యుత్ అధికారులతో కలిసి పర్యటించారు. పివిటిజి లబ్ధిదారులతో మాట్లాడి విద్యుత్ సౌకర్యం కల్పించింది లేనిది అడిగి తెలుసుకున్నారు. దిగుసోలములు గ్రామంలో 22 కనెక్షన్లకు దరఖాస్తులు వచ్చాయని 20 కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించమని ట్రాన్స్ కో అధికారులు వివరించారు. మిగిలిన రెండు కనెక్షన్లు త్వరలోనే ఇచ్చేస్తామని చెప్పారు. వర్తనాపల్లి గ్రామంలో నాలుగు దరఖాస్తులు వచ్చాయని ఆయా గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని పిఓ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఈ ఈ జి. సురేష్ కుమార్, ఎ డి ఈ , ఐ.వి. మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మహాసేన రాజేషకు టికెట్ వద్దంటూ బ్రాహ్మణ సంఘాలు టీడీపీ ఆఫీస్ ముట్టడి



విశాఖపట్నం, మార్చి 01, మేజర్న్యూస్:రానున్న ఎన్నికల్లో పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టికెట్ ను వివాదాస్పదుడైన మహాజన రాజేష్ కు కేటాయించడం పట్ల బ్రాహ్మణ సంఘాలు భొగ్గుమన్నాయి . దీనికి నిరసనగా విశాఖ నగరంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసును పెద్ద సంఖ్యలో బ్రాహ్మణులు ముట్టడించారు, అనంతరం టీడీపీ కార్యాలయం వద్ద భారీ సంఖ్యలో నిర్వహించిన ధర్నాలో బ్రాహ్మణ సంఘ నాయకులు విజయ్ సోమయాజుల, అయ్యలూరి నాగ శాస్త్రి, శివ గణేష్ శర్మ, అధికారుల అశోక్, వడ్లాది ఉదయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, అన్ని విషయాలు పట్ల అవగాహన కలిగిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సంస్కారం లేని వ్యక్తి అయిన మహాసేన రాజేష్ కు గన్నవరం టికెట్ ను కేటాయించడం యావత్ బ్రాహ్మణ సమాజాన్ని అవమానించినట్లేనని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు గారికి బ్రాహ్మణుల పట్ల, హిందూ మతం పట్ల ఏమాత్రం గౌరవ మర్యాదలు ఉన్నాగాని, వెంటనే మహాసేన రాజేష్ కు కేటాయించిన టికెట్ రద్దుచేసి దళితుల్లో ఉన్న ఉత్తముడికి ఆ టికెట్టును కేటాయించాలని వారు కోరారు.తద్వారా రాజేష్ లాంటి వ్యక్తుల వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని వారు కోరారు. ఈ విషయంలో చంద్రబాబు నాయుడు గారు మరొక్కసారి పునరాలోచించి నిర్ణయం తీసుకుంటే యావత్ బ్రాహ్మణ సమాజం వారికి అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ సందర్భంగా అనేక మంది రాజేష్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు, రాజేష్ కు ఇచ్చిన టీడీపీ టికెట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు

# పల్స్ పోలియో కార్యక్రమానికి సిద్ధం



జామి మార్చి 1(మేజర్ న్యూస్):3 వ తేదీ, ఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యాధికారి డా. ఆర్.సామ్రాజ్య లక్ష్మి తెలిపారు. శుక్రవారం ఉదయం బూత్ టీం సభ్యులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జామిలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 3344 మంది చిన్నారులకు పోలియో చుక్కలు లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. గ్రామాలలో బూత్ లు, బస్టాండు వద్ద, ప్రత్యేకముగా మొబైలు టీములు చిన్నారులకు పోలియో చుక్కలు వేయుటకు సిద్ధం చేసామని అన్నారు. గోడ పత్రికలు, బ్యానర్లు గ్రామాల వారీగా చైతన్యం కొరకు పంపిణీ చేసి, ప్రచారం కల్పించామని తెలిపారు. టీం సభ్యులందరూ సమయపాలన పాటించి, ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి, శత శాతం లక్ష్యం చేరుకోవాలని అన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.అనిల్ ప్రేమ కుమార్ మాట్లాడుతూ, వ్యాక్సిన్ శీతలీకరణము లో ఉండే విధముగా, వ్యాక్సిన్ సామర్థ్యము పరిశీలించి, పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని అన్నారు. టీమ్ సభ్యులు పని చేయవలసిన విధానము గూర్చి వివరణాత్మకంగా తెలియ చేసారు. ఈ కార్యక్రమములో ఎ.ఎన్.ఎమ్.లు,ఎమ్.ఎల్.హెచ్.పి.లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డును పునర్మించాలనే సిపిఎమ్ పోరాటం విజయవంతం

**సీపీఎం జిల్లా కార్యదర్శి అర్ రాము**




అచ్యుతాపురం ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్.అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్డును పునర్మించాలానే పోరాటం విజయవంతం అయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నారు. ఈరోజు అనకాపల్లి సిపిఎం కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి రోడ్డు విస్తరణ పేరుతో అత్యంత అధ్వానంగా తయారైన రోడ్డును నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ఇటీవల కాలంలో సిపిఎం, అఖిల పక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పోరాటంతో ఫిబ్రవరి 29వ తేదీన స్థానిక శాసనసభ్యులు పనులు ప్రారంభించ దాన్ని సిపిఎం పార్టీ హర్షిస్తుందన్నారు. 6. 5 కోట్ల నిధులతో వి ఎం ఆర్ డి ఏ ఆధ్వర్యంలో పనులు కూడా ప్రారంభం కావడానికి స్వాగతిస్తున్నామన్నారు. అయితే భారీ వాహనాలు రాకుండా కట్టడి చేయడంతో పాటు ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారాన్ని కూడా చూపాలని ఎస్ ఈ జెడ్, ఫార్మా తదితర కంపెనీలకు వెళ్లే భారీ వాహనాలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం కానీ లేదా భవిష్యత్తులో రోడ్డు విస్తరణ చేసి ఈ ప్రాంత ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఆయన అన్నారు. ప్రజలంతా కదిలి ఐక్యంగా పోరాటం చేసిన వారందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

# పల్లె పల్లెకి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ 6 పథకాలపై ప్రచారం

## టీడీపి యువ నేత కొట్టగుల్లి. సుబ్బారావు



పాడేరు, మార్చి 1,మేజర్‌న్యూస్ :అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం గుత్తుల పుట్టు పంచాయతీ పరిధిలో సిడిమెట్ట, సంత బయలు, డబ్బాపుట్టు, గోపాలపురం, తామరలు, వంతాల గుమ్మి గ్రామాల్లో శుక్రవారం తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి మేని పేస్టో ల్లో ఉన్న అరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు ప్రజలల్లో టీడీపి కేడర్ లో నూతన ఉత్తేజం తెస్తు పల్లె పల్లెకు టీడీపి యువ నేత నేత కొట్టగుల్లి సుబ్బారావు,మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి ప్రచారం ముమ్మరం చేస్తున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... టీడీపి జనసేన ప్రభుత్వం త్వరలో ఏర్పాటు జరుతుందని అన్నారు టీడీపి జనసేన కూటమిని చేస్తేనే వైస్సార్సీపీ అధినేత జగన్ రెడ్డి కి నాయకుల గుండెలల్లో రైలు పరిగెతుంది అన్నారు 2024 ఎన్నికలల్లో టీడీపి గెలుపు తథ్యం వైస్సార్సీపీ ఈ ఐదు ఏళ్లల్లో రాష్ట్ర అభివృద్ధి గాలికొదిలి పెట్టి విధ్వంస పాలనకు వైసిపి శ్రీకారం చేసింది వైసిపి పాలన ల్లో అభివృద్ధి నిల్ అవినీతి ఫుల్ అన్నారు రాష్ట్ర భవిష్యత్తు కోసం రేపటి తరాల అభ్యున్నతి కోసం టీడీపి జనసేన ప్రవేశ పెట్టిన ఆరు పథకాలు తొలి మెట్టుగా ఉంది. ప్రతి గ్రామాలల్లో పట్టణాలల్లో 2019 ఎన్నికలల్లో అసత్య ప్రచారం చేసి అధికారంల్లో వచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం కలిగించిన వ్యక్తి జగన్ రెడ్డి అన్నారు రాష్ట్ర అభివృద్ధి టీడీపి జనసేన తోనే సాధ్యం అవుతుంది అన్నారు ఈ కార్యక్రమంల్లో మాజీ మార్కెట్ చైర్మన్ బొర్రా విజయ రాణి, సర్పంచ్ బాబురావు పడాల్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బొంజుపడాల్, గ్రామ అధ్యక్షులు ఎస్ రాజబాబు, మాజీ సర్పంచ్ పిన్నయ్య దొర, టీఎన్ఎస్ఎఫ్ వినోద్, బీసీ సెల్ రామకృష్ణ, సత్యనారాయణ, గ్రామ పెద్దలు తెలుగింటి ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు

విజయనగరం టౌన్, మార్చి 1, మేజర్ న్యూస్:నగరంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు ఈరోజు పరిశీలించారు. స్థానికంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలను క్షుణ్ణంగా గమనించారు. రాజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాల,సంగీత కళాశాల, మఠం వీధిలో ఉన్న శ్రమఫల పాఠశాల లో ఉన్న పోలింగ్ కేంద్రాలను సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ముఖ్యంగా ర్యాంపుల నిర్మాణం సరిగా ఉన్నాయా లేదా, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, నీటి సరఫరా, పరిసర ప్రాంతాల పరిశుభ్రత వంటి అంశాలను గమనించి లోటుపాట్లను సరిచేయాలని అక్కడున్న అధికారులకు ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల బాధ్యత వహించాలని కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలు సంపూర్ణంగా ఉండే విధంగా చూస్తున్నామన్నారు. సమస్యాత్మక,అతిసమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కూడా పరిశీలించి అధ్యయనం చేశామన్నారు. అంతకుముందు వివిధ ప్రాంతాలలో పారిశుధ్య పనితీరును పరిశీలించారు. రహదారుల పైన చెత్త చదరాలు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని సిబ్బందికి ఆదేశించారు. భవన నిర్మాణ సామాగ్రి రహదారులపై లేకుండా చూడాలన్నారు. భావన నిర్మాణ వ్యర్థాలు రహదారులపై నిలువ లేకుండా చూడాలని కార్యదర్శులకు సూచించారు.

## 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను, ఖాళీ స్థలముల పన్నుల బకాయిలపై వడ్డీ మాఫీ

విజయనగరం టౌన్, మార్చి 1, మేజర్ న్యూస్:2023 - 24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తిపన్ను, ఖాళీ స్థలముల పన్నుల బకాయిలపై వడ్డీ మాఫీని చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. 2024 మార్చి 31వ తేదీ లోపుగా ఆస్తి మరియు ఖాళీ స్థలముల పన్నును ఒకేసారి లేదా వాయిదాలలో చెల్లిస్తేనే వడ్డీ మాఫీ వర్తిస్తుందని పేర్కొన్నారు. గతంలో వడ్డీ చెల్లించి ఉంటే పన్నుల్లో సర్దుబాటు చేస్తామని స్పష్టం చేశారు. కావున ఆస్తిపన్నుదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇందుకోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసామన్నారు. నేరుగా నగదు రూపంలో గానీ, డిడి రూపంలో గానీ, ఆన్లైన్ విధానంలో గాని పన్నులు చెల్లించుకోవచ్చుని చెప్పారు. సకాలంలో పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు

## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలి

విజయనగరం టౌన్, మార్చి 1, మేజర్ న్యూస్:ఈనెల 3వ తేదీన నగర వ్యాప్తంగా చేపట్టనున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు విధిగా వేయించాలని అన్నారు. పోలియో రహిత సమాజమే ధ్యేయంగా ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా మార్చి 3 తేదీన నగరంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల్లో పిల్లలకు చుక్కల మందులు వేయించాలని చెప్పారు. ఎటువంటి అపోహలకు తావు లేకుండా పోలియో చుక్కలు వేయించుకోవాలని సూచించారు. నగరంలో నిర్దేశత పోలియో కేంద్రాల తో పాటు మొబైల్ పోలియో కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామన్నారు.

## ధర్మపురిలో కొళాయి కనెక్షన్లను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్



విజయనగరం టౌన్, మార్చి 1, మేజర్ న్యూస్:నగరంలోని 30వ డివిజన్ ధర్మపురిలో ఏర్పాటుచేసిన కొళాయి కనెక్షన్ల ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. ధర్మపురి చేరుకున్న ఆయనకు స్థానిక వైసీపీ నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కుళాయిలను లాంఛనంగా ప్రారంభించిన ఆయన స్థానికంగా ఉన్న నీటి కష్టాలను తీర్చారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతిరావు, వైసీపీ నాయకులు కనకల కృష్ణ మాట్లాడుతూ ధర్మపురిలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు నీటికి ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. సమస్య తెలుసుకున్న కోలగట్ల 20 కోట్ల రూపాయలు మంజూరు చేయించి వాటర్ ట్యాంకును నిర్మించారన్నారు. ఈరోజు కొళాయి కనెక్షన్లను ప్రారంభించి ప్రజల దాహార్తిని తీర్చారన్నారు. ఎన్నడూ లేనంత అభివృద్ధి తమ డివిజన్లో కోలగట్ల నేతృత్వంలో జరిగిందన్నారు. దీంతో ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. మరోసారి ఆయనను శాసన సభ్యునిగా గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నది తమ అభిప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ డివిజన్ అధ్యక్షుడు పూసర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రేబాకలో మెయిన్ డ్రైన్ నిర్మాణం

### కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎంపిపి సూరిబాబు



అనకాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలో గల రేబాక గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గురజాడ కాలనీ గ్రామ పంచాయతీ నిధుల నుండి సుమారు 10 లక్షల రూపాయలతో మెయిన్ డ్రైన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ఉన్న ప్రారంభించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ , ఎంపీటీసీ మంత్రి సంతోషమ్మ , 6వ వార్డు మెంబర్ చందక లక్ష్మమ్మ, వైస్సార్సీపీ మండల నాయకులు మంత్రి సత్తిబాబు, మార్టూరు భాస్కర్ రావు , సచివాలయం కన్వీనర్లు కోన కిషోర్ కుమార్, ఇంటి లక్ష్మణరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహారాజా బీఈడీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ గేదెల అప్పల నాయుడు మృతి.

### -జి.ఏ నాయుడు మాస్టారు మృతికి పలువురు.సంతాపం



నెల్లిమర్ల మార్చి 1,మేజర్‌న్యూస్ :నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, అధ్యాత్మికవేత్త గేదెల అప్పలనాయుడు మాస్టారు(80) గురువారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎంఎ, ఎంఈడీ పట్టాలతో పాటు గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తి జి.ఏ.నాయుడు మాష్టర్ ఆయన విజయనగరం మహారాజా బీఈడీ కళాశాలలో సాంఘిక శాస్త్రం విభాధిపతిగా, కొంతకాలం ప్రిన్సిపాల్ గా ఆయన పనిచేశారు. ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు. నాయుడు మాష్టర్ శిష్యులు వివిధ రంగాలలో. సేవలు అందిస్తున్నారు .జిల్లా నుంచి మొట్టమొదటి జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పట్నాయక నరసింహం మాస్టారుకు గేదెల అప్పలనాయుడు మాస్టారు శిష్యుడు కావడం గమనార్హం. నాయుడు మాస్టారు విద్యాదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొనేవారు , తంగుడు బిల్లి గ్రామం.లో.నాయుడు మాష్టర్ చొరవ తో.మహారాజా కళాశాల స్టూడెంట్స్ ను తమ గ్రామానికి తీసుకుని వచ్చి ఎన్.సి సి ప్రోగ్రాం ద్వారా మొట్ట మొదటిసారిగా తమ గ్రామానికి రోడ్డు వేసిన ఘనత నాయుడు మాస్టారికే దక్కుతుందని చందక రామ్మూర్తి మాస్టర్ లాంటి వాళ్ళు గుర్తుచేయడం.గమనార్హం. గ్రామ అభివృద్ధిలో నాయుడు మాస్టారు కీలక పాత్ర పోషించారని.గ్రామ పెద్దలు, ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఉద్యోగం చేస్తుండగానే పలు సేవా కార్యక్రమాలఅభివృద్ధికి పాటుపడేవారు నాయుడు మాస్టారు.విజయనగరం సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడిగా చాలాకాలం పాటు నాయుడు మాస్టారు సేవలందించారు. నాయుడు మాస్టారు మృతి పట్ల ఆయన విద్యార్థులు, తంగుడుబిల్లి గ్రామ పెద్దలు, ప్రజలు, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

## సూపర్ సిక్స్ పైఇంటింటి ప్రచారం

### ఎంపిటిసి సభ్యులుసుమన్ ఆధ్వర్యంలో కార్యక్రమం



గరుగుబిల్లి, మార్చి 1, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రావివలస ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో శంఖా రావం కార్యక్రమంలో భాగంగా శుక్రవార%శీ% రాత్రి క్లస్టర్ ఇన్చా ర్జిలతో కలిసి డోర్ టు డోర్ వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ గురించి వివరిం చారు. ఈసందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు లేదా నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందజేయ డం, అదేవిధంగా స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి పది హేను వేల రూపాయలు చెల్లించడం జరుగు తుంద న్నారు. ప్రతి రైతుకు ఏటా20 వేల రూపా యలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం తదితర కార్య క్రమాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింద న్నారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఆర్నిపల్లి గంగాధరనాయుడు, గుంట్రెడ్డి వెంకట నాయుడు ,గొర్లి కిషోర్ కుమార్, తదితరు లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన ఫస్టుఇయర్ ఇంటర్ పరీక్షలు

జలుమూరు మార్చి 01 మేజర్ న్యూస్:జలుమూరు మండలంలో ప్రభుత్వ జూనీయర్ కళాశాల లో జరిగే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి ఈ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 283మంది కాగా హాజరై వారు 278మంది ఇందులో పురుషులు 73మంది, మహిళా విద్యార్థులు 205 గా ఉన్నారు పరీక్షకి హాజరు కానీ వారు 5గురు ఉన్నారు, ఈ విద్యార్థుల కొరకు 7రూమ్స్ ఏర్పాటు చేయ్యగా, సిబ్బంది 14 మంది పాల్గొన్నారు, చీఫ్ సూపెరడెంట్ డి వేణుగోపాల్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఐ.మాధవరావు, ఈ విద్యార్థుల కొరకు మెడికల్ సాఫ్ మరియు మంచినీటి సదుపాయాలు చేశారు,

## ఇళ్ల పట్టాదారులకు పూర్తి స్థాయి భద్రత, సర్వ హక్కులు ప్రభుత్వం కల్పించింది



కె.కోటపాడు,మార్చి,01.నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇంటి స్థల హక్కు పత్రాలను పూర్తి స్థాయి భద్రత, సర్వ హక్కులు ప్రభుత్వం కల్పించి, సియం జగన్ ఇచ్చిన మాట ప్రకారమే పేదల సొంత ఇంటి కల నెరవేర్చి ఇళ్లను లబ్ధి దారులకు అందజేస్తుందని డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. కె.కోటపాడులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఉపముఖ్యమంత్రి పాల్గొని పలువురికి ఇంటి స్థల హక్కు పత్రాలను పంపిణి చేసారు. 435 మందికి మంజూరు అయినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ,ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, రెవెన్యూ అధికారులు స్థానిక నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

## జిల్లాలో రూ.34.73 కోట్లు విద్యాదీవెన నిధులు విద్యార్థుల ఖాతాల్లో జమ

### ఏసంయుక్త కలెక్టర్ కె.మయూర్ అశోక్ వెల్లడి



విశాఖపట్నం, మార్చి 01, మేజర్న్యూస్: జిల్లాలో జగనన్న విద్యా దీవెన క్రింద రూ.34.73 కోట్ల నిధులను 44,177 మంది విద్యార్థులు,తల్లుల ఉమ్మడి ఖాతాల్లో జమచేసినట్లు సంయుక్త కలెక్టర్ కె.మయూర్ అశోక్ పేర్కొన్నారు.పేద విద్యార్థుల పెద్ద చదువులకై పూర్తి ఫీజు రీ ఎంబర్స్మెంట్ క్రింద 2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు గల త్రైమాసికానికి జగనన్న విద్యా దీవెన నిధుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా పామర్రు నుంచి ప్రారంభించగా, జిల్లాలో కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరం నుంచి జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 44,177 మంది విద్యార్థులు, తల్లుల ఉమ్మడి ఖాతాల్లో రూ.34,72,64,615/-లు జగనన్న విద్యా దీవెన నిధులు జమ అయినట్లు తెలిపారు. ఇందులో బి.సి.కార్పొరేషన్ ద్వారా 38,017 మంది బి.సి,ఈబిసి,కాపు విద్యార్థులకు గాను రూ.29,87,42,161/-లు, ఎస్.సి సంక్షేమ శాఖ ద్వారా 1,512 మంది క్రిస్టియన్, ముస్లిం, మైనారిటీ విద్యార్థులకు రూ.1,23,30,284/- లను జాయింట్ ఖాతాల్లో జమచేసినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. అనంతరం జగనన్న విద్యాదీవెన నిధుల నమూనా చెక్కును తల్లులు, విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, రాష్ట్ర యాత సంక్షేమ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పిల్లి సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.రామారావు , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె.శ్రీదేవి, ఇతర అధికారులు,పలు కళాశాలల విద్యార్థులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు

## సమస్య ఏంటో చెప్పండి ...!

### ప్రజా దర్బార్ లో వెల్లువెత్తిన వినతులు

### దక్షిణ ప్రజలకు అండగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం మార్చి 1 మేజర్న్యూస్:సమస్య ఏంటో చెప్పండి.. .అంటూ ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఏ.వీ.ఎన్ కళాశాల దరి జామియా మసీదు వద్ద మంగళవారం ముస్లింల కోసం నిర్వహించే ప్రత్యేక ప్రజా దర్బార్ లో వాసుపల్లి స్థానికులు నుండి వినతలు స్వీకరించారు. 30, 36, 37 వార్డు పరిధిలో ఉన్న వెల్లి వీధి జంక్షన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్యాణ మండపాన్ని ఐదు రెల్లి వీధులకు చెందిన గౌతం బాబా సేవా సంఘానికి మెయింటెనెన్స్ కు ఇవ్వాలని ఎమ్మెల్యేను కుల పెద్దలు అభ్యర్థించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం, టిడ్కో, ప్రభుత్వ గృహ మంజూరు సమస్యలు, నూతన పెన్షన్లు వంటి అనేక ఫిర్యాదులు ప్రజల నుండి స్వీకరించారు. అలాగే వీధుల్లో విద్యుత్ లైట్స్ వెలగకపోవడం వంటి, మౌలిక వసతుల వంటి సమస్యలు కూడా వచ్చాయి. జగనన్న ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉంచడమే తమ లక్ష్యమని, అన్ని పార్టీలకు ఏజెండాలో ఉంటాయని వైసిపి ప్రభుత్వానికి మాత్రం ప్రజలే ఎజెండా అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %ం% జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకొండ ఆలయ ఘాట్ రోడ్డు త్వరలో ప్రారంభిస్తాం

### సత్యనారాయణ స్వామి ఆశీస్సులతో ప్రతిపక్షాల అడ్డుకట్టను తొలగించగలిగాం

### ఘాట్ రోడ్ పనులు పరిశీలించిన దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, మార్చి 01, మేజర్న్యూస్:ఇసుకకొండ సత్యనారాయణ ఘాట్ రోడ్డు పనులు వేగవంతం కావాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక వైసిపి నాయకులతో కలిసి ఘాట్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో దక్షిణ ప్రాంతంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ నీ కలిసి కోరడం జరిగిందన్నారు. ఇప్పటికే అధికారులతో కలిసి మాట్లాడమన్నారు. ఎంతో ప్రసిద్ధ గాంచిన సత్యనారాయణ స్వామి ఆలయానికి జగనన్న ప్రభుత్వంలో మహర్దశ పట్టనున్నట్లు వెల్లడించారు. ఘాట్ రోడ్డు అందుబాటులోకి వస్తే భక్తులకు తాకిడి మరింత పెరుగుతుందని వెల్లడించారు. సుమారు 11 కోట్ల రూపాయలతో కిలోమీటర్ పొడవునా రోడ్డు అందుబాటులోకి వస్తే పూర్ణ మార్కెట్ నుండి నేరుగా ఆలయాన్ని చేరుకోవచ్చు అన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకున్నప్పటికీ సత్యనారాయణ స్వామి ఆశీస్సులతో అడ్డు తొలగించి నిర్మాణాలు చేయగలిగామన్నారు. రోడ్డు పక్కన ఉన్న చిన్నపాటి వక్ఫ్ బోర్డ్ స్థలానికి బదులుగా స్థలాన్ని కేటాయించి టీడీఆర్ ఇచ్చి సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఈనెల 6వ తేదీన సత్యనారాయణ స్వామి ఆలయ ఘాట్ రోడ్డును ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.

## శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో ఘనంగా శివరాత్రి రాటోత్సవ వేడుకలు.



విశాఖపట్నం, మార్చి 01, మేజర్న్యూస్:పూర్ణా మార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగు శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం పండుగ రాట ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై రాట శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి శివరాత్రి ఉత్సవాలుఘనంగా జరుగుతాయన్నారు. ఈ ఏడాది కూడా ఆలయ కార్యనిర్వాహణాధికారి, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. భక్తులకు అమ్మవారి దర్శనం, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్లు చేశారన్నారు. దక్షిణ నియోజకవర్గంలో ఎన్నో ప్రతిష్టాత్మకమైన అతి పురాతనమైన ఆలయాలు ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల వాల్పోస్టర్ ఆవిష్కరించారు.ఈ నెల 7న చాటింపు ఉత్సవం,8న శివరాత్రి,9న ఆలయ వార్షికోత్సవ వేడుకలు జరుగుతాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శేఖర్ బాబు, ధర్మకర్తల మండలి చైర్మన్ నాయని మల్లిబాబు, ధర్మకర్తలు ధవళ లక్ష్మీనారాయణ, కండిపిల్లి వరలక్ష్మి, సరెపల్లి వెంకటలక్ష్మి, బత్తిన మంగరాజు, యాళ్ల రమణమ్మ, కె. రూపావతి, దశమంతుల వేణుగోపాల్, ఎక్స ఆఫీషియో సభ్యులు ఆర్. రాంబాబు,35వ వార్డు వైసిపి అధ్యక్షులు అలపన కనకరెడ్డి, ఆది విష్ణురెడ్డి, వాసుపల్లి సుబ్రహ్మణ్యం, మల్లా వెంకట విజయ్, దక్షిణ వైసీపీ నాయకులు, ఆలయ సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో కళ్లద్దాలు పంపిణీ



ఆరిలోవ, మార్చి 1 (మేజర్ న్యూస్ ):గీతం హాస్పిటల్ -ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా జీవీఎంసీ 12వ వార్డు ఆరిలోవ టి ఐ సి పాయింట్ వద్ద ఉచిత కళ్ళ అద్దాలు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపులో భాగంగా కంటి సమస్యలు ఉన్నవారికి డాక్టర్. చీటీ మేరకు కళ్లద్దాలు ను 12వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, టీడీపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు చేతులమీదుగా 126 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, అధ్యక్షులు గాడి సత్యం, పార్లమెంట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోల రావు,9వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్,11వ వార్డు ఇంచార్జి రాగతి అచ్యుతరావు, దువ్వి తాతారావు,బాదరు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎస్.ఎం.ఈ. సర్వే అండ్ల సపోర్ట్ పోస్టరును విడుదల చేసిన జేసీ



విశాఖపట్నం, మార్చి 01 :- ఎం.ఎస్.ఎం.ఈ.(మైక్రో, స్మాల్ %ం% మీడియం ఎంటర్ ప్రైజస్) సర్వే అండ్ సపోర్ట్ పోస్టరును జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ శుక్రవారం తన ఛాంబరులో విడుదల చేశారు. ఈ సర్వే కోసం మొబైల్ యాప్ ను రూపొందించినట్లు ఈ సందర్భంగా జేసీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పట్టణ ప్రాంతాల్లో వార్డు అమెనిటీ సెక్రటరీలు ఈ సర్వేను మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తారని చెప్పారు. ఎం.పి.డీ.ఓలు, మున్సిపల్ కమిషనర్లు, అడిషనల్ డెవలప్మెంట్ కమిషనర్ల ద్వారా ఈ సర్వే పురోగతిని జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తుందని జేసీ వివరించారుకార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సిహెచ్. గణపతి, డిఎల్డిఓ ఆర్. పూర్ణిమాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రి, కూలీల రేట్లు పెంపు.

పాయకరావుపేట మార్చ్ 1 మేజర్ న్యూస్:నిత్యవసర ధరలు పెరిగిపోవటం వల్ల భవన నిర్మాణ కార్మికుల తాపీ మేస్త్రి,కూలీల రేట్లు పెంచుతున్నట్లు తుని పాయకరావుపేట భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు మజ్జురి నారాయణరావు తెలిపారు.ఈ మేరకు ఏర్పాటుచేసిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో పెరిగిన రేట్లు తెలిపారు.తాపీ మేస్త్రి కి రూ.850,మగ కూలికి రూ.700,ఆడకూలికి రూ.550 గా రేట్లు నిర్ణయించారు. భవన నిర్మాణ యజమానులు కొత్త రేట్లు ఇచ్చి సహకరించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో తుని పాయకరావుపేట భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.